TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 50 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . బుధవారం 07 జనవరి 2026 వెల 4:00


## 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ లాబ్ ప్రారంభిస్తాం: భట్టి



**హైదరాబాద్, జనవరి 06 (నిజాయితి) :** సింగరేణి కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి ఆసుపత్రుల్లో మార్చి నాటికి వైద్యులు, సిబ్బంది ఖాళీలు భర్తీ చేస్తామని అన్నారు. మంగళవారం శాసనసభలో భట్టి కీలక ప్రకటన చేశారు. సింగరేణిపై అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కార్మికుల భద్రతకు భరోసాగా రూ. కోటి ప్రమాద బీమా కల్పిస్తున్నామని, సింగరేణితో పాటు విద్యుత్ ఉద్యోగులకూ వర్తిస్తుందని సూచించారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ లాబ్ ప్రారంభిస్తామని తెలియజేశారు. 32 మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని.. త్వరలో భర్తీ చేస్తామని అన్నారు. 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ జరుగుతోందని, రామగుండంలో క్యాత్ ల్యాబ్ నిర్మాణం పిపిపి మోడల్ లో చేపడుతున్నామని అన్నారు. త్వరలో ప్రభుత్వ ఉద్యోగులందరికి రూ. కోటి బీమా అందిస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## అగ్నిప్రమాదంలో మెట్రో అధికారితో సహా కుటుంబం మృతి



**న్యూఢిల్లీ, జనవరి 06 (నిజాయితి) :** అగ్నిప్రమాదంలో మెట్రో అధికారితో సహా కుటుంబం మృతిన్యూఢిల్లీ : ఢిల్లీ లోని ఒక ఫ్లాట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మెట్రో అధికారితో సహా ఆయన కుటుంబ సభ్యులు మరణించారు. మృతులను ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ (డిఎంఆర్‌సి)లో అసిస్టెంట్ సెక్షన్ ఇంజనీర్ (సిగ్నలింగ్ అండ్ టెలికాం)గా పనిచేస్తున్న అజయ్ విమల్ (45).ఆయన భార్య నీలమ్ (38) . వాని 10 ఏళ్ల కుమార్తె జాహ్నవిగా పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఢిల్లీ నగరం, ఆదర్శనగర్ ప్రాంతం లోని ఓ అపార్ట్‌మెంట్‌లో అజయ్ విమల్, తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతడికి జాహ్నవి అనే 10 ఏళ్ల కుమార్తె ఉంది. అజయ్ ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.మంగళవారం తెల్లవారు జామున 2.30 గంటల సమయంలో వారింట్లో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు , అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసి లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూమ్‌లో తీవ్రమైన గాయాలతో అజయ్ కుటుంబం కనిపించింది. ఆస్పత్రికి తరలిస్తుండగా వారు మరణించారు. మంటలను ఆర్పేటప్పుడు అగ్నిమాపక సిబ్బందిలోని రమేశ్ అనే వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నీటిని వేడి చేసేందుకు పెట్టిన హీటర్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని పోలీసులు అనుమానిస్తున్నారు.






## 50 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన తహసీల్దార్

**నాగిరెడ్డిపేట, జనవరి 06 (నిజాయితి) :** 50 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన తహసీల్దార్ప్రజలు ప్రభుత్వ కార్యాలయల్లో తమ సమస్య లు పరిస్కారించడం కోసం ఎవరికీ లంచాలు ఇవ్వవద్దని ఎవరైనా లంచం అడిగితే 1604 నెంబర్ కు కాల్ చెయ్యాలని అవినీతి నిరోధక శాఖ డిఎస్పి శేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం నాగిరెడ్డి పేట తహసీల్దార్ కార్యాలయం పై డిఎస్పి తో పాటు, సిఐ లు వేణుకుమార్, నగేష్ లతో పాటు తన సిబ్బంది తో తహసీల్దార్ కార్యాలయం పై దాడి చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్, అతని అసిస్టెంట్ అజయ్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఓ రైతు తన వారస్వత్వ భూమిని తన పేరు పై పట్టా చేయమని తహసీల్దార్ కార్యాలయం కు వస్తే తహసీల్దార్ 50 వేలు డిమాండ్ చేశాడని తెలిపారు. బాధితుడు తమకు పిర్యాదు చెయ్యగా లంచం తీసుకుంటుండగా కార్యాలయం లో పట్టుకున్నామన్నారు.తహసీల్దార్ శ్రీనివాస్ రావు, డబ్బులు తన అసిస్టెంట్ కు ఇవ్వమని చెప్పారన్నారు. శ్రీనివాస్ రావు లంచం తీసుకున్న సంఘటనే కాకా కార్యాలయం లోని రికార్డులను, ఇంతకు ముందు చేసిన పట్టాలను, ఆయన సంపాదించిన ఆస్తులు వివరాలపై మధ్యామ నుండి సాయంత్రం వరకు కార్యాలయం తలుపులు మూసి పోలీస్ లను బయట కాపలా పెట్టి విచారణ జరిపారు. తహసీల్దార్ కార్యాలయం లో తీసుకున్న లంచంతో పాటు హైదరాబాద్ లోని కూకట్ పల్లి లో ఉన్న తహసీల్దార్ ఇంటి పై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడి చేసి విచారణ జరిపారు. బ్యాంకు ల ఖాతా లను ఇంట్లో ఉన్న ఆభర్ణలను ఆయన ఆస్తులపై పూర్తి విచారణ జరిపినట్లు డిఎస్పి తెలిపారు.

## మత్తు పదార్ధాలతో యువత - చదువుతోనే రక్షణ

మత్తు పదార్ధాలతో యువత  చదువుతోనే రక్షణయువత భవిష్యత్తును మింగేస్తున్న మత్తు పదార్థాలు. కుటుంబాలు, సమాజం అప్రమత్తం కావాల్సిన సమయంమట్టి వాసనతో పెరిగిన ఈ దేశ యువత, ఈ రోజు మత్తు పదార్థాల మాయలో చిక్కుకుంటోంది. చేతిలో పుస్తకం ఉండాల్సిన వయసులో, మత్తు పదార్దాలు అనే విషాన్ని చేతుల్లో పట్టుకుంటూ తమ భవిష్యత్తును తామే చీకటిలోకి నెట్టుకుంటున్నారు. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు ఒక తరం భవిష్యత్తు ను ప్రశ్నార్థకం చేస్తున్న సామాజిక విపత్తు.మత్తు పదార్దాలు తాత్కాలిక ఆనందం ఇస్తాయనే అపోహ యువతను వేగంగా ఆకర్షిస్తోంది. కానీ ఆ ఆనందం క్షణకాలమే. దాని ప్రభావం జీవితాంతం వెంటాడుతుంది. మత్తు మొదట మనిషి ఆలోచన శక్తిని హరించేస్తుంది. ఆ తరువాత లక్ష్యాలను చంపేస్తుంది. చివరికి వ్యక్తినే కుటుంబానికి భారంగా మార్చేస్తుంది.ఈ వ్యసనం ప్రభావం ఒక్క యువకుడితోనే ఆగిపోదు. ఒక తల్లి నిద్ర పోగొట్టుకుంటుంది. ఒక తండ్రి ఆశ నేలచూపులు చూస్తాయి. ఒక కుటుంబం మొత్తం మానసికంగా, ఆర్థికంగా క్షీణిస్తుంది. సమాజం చూస్తూ మౌనం వహిస్తే, ఈ సమస్య మరింత విస్తరిస్తుంది.మత్తు పదార్ధాలు ధైర్యం ఇస్తాయనే వాదన కూడా అపోహే. నిజమైన ధైర్యం అంటే కష్టాల మధ్య నిలబడి చదువును కొనసాగించడం. ఆకలిగా ఉన్నా పుస్తకాన్ని వదలకపోవడం. విఫలమైనా మళ్లీ లేచి ప్రయత్నించడమే ధైర్యం. ఆ ధైర్యాన్ని ఇచ్చేది చదువే.చదువు మత్తు కాదు, కానీ అది మనిషిని మలుస్తుంది. చదువు ఆలోచనను పదును పెడుతుంది. ప్రశ్నించే శక్తిని ఇస్తుంది. గౌరవంతో జీవించే మార్గాన్ని చూపిస్తుంది. చదువుతోనే వ్యక్తి ప్రయోజకుడిగా మారుతాడు, సమాజానికి దారి చూపే స్థాయికి ఎదుగుతాడు.ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాలకులు, సామాజిక సంస్థలు అందరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు, విద్యా విలువలపై చర్చలు, యువతకు మార్గనిర్దేశం చేసే వేదికలు పెంచాల్సిన అవసరం ఉంది.యువతకు ఒక్కటే సందేశం మత్తు పదార్థాలు జీవితాలను సమాధి చేస్తాయి.చదువు జీవితాలకు అర్థం ఇస్తుంది.ఎంపిక యువత చేతుల్లోనే ఉంది. మత్తులో మాయమవుతారా? లేక చదువుతో చరిత్రలో చోటు సంపాదిస్తారా? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఈ తరం మీదే ఉంది.



ఏర్పుల వర్షశ్రీ, (ఎంసీజె)

# ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలి.

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, జనవరి 06 (నిజాయితి) :** మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఓటరు ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఓటర్ జాబితా సవరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... జిల్లా వ్యాప్తంగా 3 మున్సిపాలిటీల్లోని వార్డుల వారీగా ఓటర్ల జాబితా అభ్యంతరాల పై మున్సిపాలిటీల వార్డుల వారీగా ఇదివరకే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ముసాయిదా ఓటర్ల జాబితాను జనవరి 1న నోటీసు బోర్డులపై వార్డుల వారీగా ప్రచురించడం జరిగిందని, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సకాలంలో సమర్పించాలని సూచించారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10న ప్రచురించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం కోరారు. నాగర్ కర్నూలు జిల్లా పరిధిలోని మూడు మున్సిపాలిటీలు, నాగర్ కర్నూల్, మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు, 48 పోలింగ్ కేంద్రాలు , కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు, 44 పోలింగ్ కేంద్రాలు , కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 19 వార్డులు, 38 పోలింగ్ కేంద్రాలు , తెలిపారు.ఇప్పటివరకు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో 28, అభ్యంతరాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 2, అభ్యంతరాలు కొల్లాపూర్ మున్సిపాలిటీలో 50, అభ్యంతరాలు వచ్చాయని వాటిని అన్నిటిని వెంటనే పరిష్కరిస్తామని, ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఒక వార్డుకు సంబంధించిన ఓటర్ మరో వార్డులో ఓటర్ గా ఉన్నట్లయితే ఈనెల తొమ్మిదో తేదీ నాటికి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలపాలని జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు కోరారు. ఫామ్ 7 లేకుంటే ఏ ఒక్క ఓటరు తొలగించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు గుర్తించిన, డూప్లికేట్, డబల్ ఓట్లు, చనిపోయిన, ఇతర ప్రాంతాలకు, తరలి వెళ్లిన ఓటర్ల వివరాలను తమకు అందిస్తే పరిశీలించి ఫామ్ 7 ద్వారా తొలగిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.మూడు మున్సిపాలిటీల పరిధిలోని వార్డుల వారీగా జాబితా ప్రచురించడం జరిగిందని, ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ నెల 9వ తేదీ నాటికి అధికారులకు తెలియపరచాలని, ఈనెల 10వ తేదీన తుజజాబితా విడుదల కానున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల కు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

# ద్విచక్ర వాహనంపై క్షేత్రస్థాయిలో

## భూభారతి దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల, జనవరి 06 (నిజాయితి) :** భూభారతి సమస్యల పరిష్కారం కోసం చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.మంగళవారం కేటిదొడ్డి మండలం పాగుంట గ్రామ శివారులోని 103 సర్వే నంబర్‌లో భూభారతి కింద పట్టా భూములు నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో ఏర్పడిన సమస్యపై దరఖాస్తు చేసుకున్న స్థానిక రైతులను కలెక్టర్ ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా గ్రామంలో దారి సరిగా లేకపోవడం వల్ల బైక్‌పై వ్యవసాయ భూముల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంబంధిత భూముల పూర్వ రికార్డులు, సర్వే వివరాలు, డాక్యుమెంట్లను సమగ్రంగా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ప్రకారం నిషేధిత భూములపై వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్వపు రికార్డులు, సర్వే డాక్యుమెంట్లు, ఫీల్డ్ సర్వే ఆధారంగా పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును న్యాయపరమైన విధానంతో, పారదర్శకంగా,ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అనంతరం కేటిదొడ్డి మండలం, కేటీదొడ్డి గ్రామంలోని 67 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తులో ఉన్న మిస్సింగ్ సర్వే నంబర్లను ఫీల్డ్‌లో స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు,భూ యజమానుల సమస్యలు, అభ్యంతరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**గద్వాల, జనవరి 06 (నిజాయితి) :** గద్వాల పట్టణంలోని 36వ వార్డ్ వడ్లవీధికి చెందిన వడ్డే చంద్రన్న ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కమ్మరి సునీత రాము మంగళవారం ఉదయం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చంద్రన్న కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కమ్మరి రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లిఫ్ట్ నర్సింహా. పాండు. మేస్త్రీ నరసింహ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి.

### - డిఈఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్, జనవరి 06 (నిజాయితి) :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరువైన సామర్థ్యాలు అందేలా కృషి చేయాలని, విద్యార్థులుమెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన ఉపాధ్యాయులు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. తెలకపల్లి మండల పరిధిలోని బండపల్లి ప్రాథమిక పాఠశాల, గట్టు నెల్లికోదురు ప్రాథమికోన్నత పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ మంగళవారం తనిఖీచేశారు.పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పరిశీలించారు.విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించే విశ్వాసామర్థ్యాలను చతుర్వేది ప్రక్రియలు విద్యార్థుల బోధన సామర్థ్యాలను పెంపొందించాలని డీఈఓ సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించండి

### ముదిరాజ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్

**మహబూబ్‌నగర్, జనవరి 06 (నిజాయితి) :** మంగళవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ఆల్ పార్టీ మీటింగ్ కు హాజరైజిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా కొనసాగించాలని డివిజన్ వైస్ గా వచ్చిన అభ్యంతరాలని పరిణలో కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తమకు పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా సహకరిస్తుందని ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ తెలియజేయడం జరిగింది. ఈ మీటింగ్ లో కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, కాంగ్రెస్ నాయకులు గంజి ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్, చందు యాదవ్ తదితరులు ఉన్నారు

# ఖమ్మం బీ.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్...

## కాంగ్రెస్ లోకి క్యూకడుతున్న బీఆర్ యస్ కార్పొరేటర్లు

- మంత్రి తుమ్మల నాయకత్వానికి జై కొట్టిన కార్పొరేటర్లు
- బీ.ఆర్.ఎస్ పార్టీ నుంచి 5 గురు మహిళా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- మంత్రి తుమ్మల నాయకత్వంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న కార్పొరేటర్లు



**ఖమ్మం, జనవరి 06 (నిజాయితి) :** ఖమ్మం జిల్లాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. దీంతో రాజకీయాలు రంజుగా మారాయి. బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నాయి. బీఆర్ యస్ కు చెందిన ఐదుగురు మహిళా కార్పొరేటర్లు సోమవారం మూకుమ్మడిగా మంత్రి తుమ్మల ఆధ్వరంలో హైద్రాబాద్ గాంధీ భవన్ కు చేరుకొని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కండలు కప్పుకొని బీఆర్ యస్ పార్టీకి షాక్ ఇచ్చారు. మొత్తం 10 మంది కార్పొరేటర్లు చేరతారని అనుకోగా ఈ దఫా ఐదుగురు మరో సారి మరికొంతమంది చేరనున్నారని సమాచారం.. దీంతో బీఆర్ఎస్ అలర్ట్ అయింది. తమ కార్పొరేటర్లను కాంగ్రెస్‌లో చేరకుండా చేసేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తుంది. ఒక సామాజిక వర్గానికి చెందిన కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేరకుండా అదే సామాజికవర్గానికి చెందిన బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వత్తిడి చేస్తున్నారని తెలుస్తుంది. అయితే తమ అవసరాలు రానున్న ఎన్నికల్లో తిరిగి గెలుపొందాలంటే తప్పని సరిగా పార్టీ మారాల్సిన అవసరం ఉందని వారు అంటున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దమవుతున్న వేళ జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఆసక్తిగా మారాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మంకు వస్తున్న సమయంలో జరుగుతున్న ఈ పరిణామాలపై బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఖమ్మంలో పార్టీని తిరిగి పట్టాల మీదకు తెచ్చి గులాబీ పార్టీకి పూర్వవైభవం తేవాలని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయా? లేదా చర్చలు జరుగుతున్నాయి.. ఖమ్మం మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ ను మరింత బలహీన పరచాలని కాంగ్రెస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తుండగా, తమ కార్పొరేటర్లను కారు దిగకుండా చూడాలని బీఆర్ఎస్ యధాశక్తి ప్రయత్నం చేస్తుంది. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లు ఉండగా, 2021 ఏప్రిల్ లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 45 డివిజన్లు గెలుపొందగా, కాంగ్రెస్ 11, సిపిఐ, సిపిఎం చెరో రెండు డివిజన్లలో విజయం సాధించాయి. మరో డివిజన్లో బీజేపీ గెలుచుకుంది. అధికార పార్టీగా ఉన్న బీఆర్ఎస్ రెండవసారి కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగురవేసింది. బీఆర్ఎస్ కు చెందిన పూనుకొల్లి నీరజ మేయర్ అయ్యారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. ఖమ్మం కార్పొరేషన్ లో కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం ప్రారంభించారు. చివరకు మేయర్ నీరజ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నాడు 11 మందిగా ఉన్న కాంగ్రెస్ కార్పొరేటర్లు మరో 26 మంది చేరడంతో 37 కు చేరుకున్నారు. మరో ఐదారుగురు కాంగ్రెస్ చేరబోతున్నారని వారు తమతో టచ్ లో ఉన్నారని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. దీంతో బీఆర్ యస్ సంఖ్యరీత్యా మరింత బలహీనపడే అవకాశం ఉంది. 12 వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ, 25 వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, 32 వ డివిజన్ కార్పొరేటర్ డోనవన్ సరస్వతి, 40.వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ, 55 వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి లను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు, సమర్ధవంతమైన నాయకత్వం - సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, పార్టీ మారిన కార్పొరేటర్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలి

### తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు




**నాగర్‌కర్నూల్, జనవరి 06 (నిజాయితి) :** మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే పరిష్కరించాలని వారు అన్నారు. సిబ్బందికి జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని ఉద్యోగ విధి నిర్వహణలో మరణించినటువంటి సిబ్బందికి 20 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని మరణించిన వారికి దహన ఖర్చులు 20.000గా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, యూనియన్ జిల్లా నాయకులు రామకృష్ణ, బాలస్వామి, వెలుగొండ రాములు, శంకర్, మైబుస్, రామకృష్ణ, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై బీఆర్ఎస్ సమరభేరి



**నాగర్‌కర్నూల్, జనవరి 06 (నిజాయితి) :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శించింది. ఈ సందర్భంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని నార్లాపూర్ రిజర్వాయర్‌ను మంగళవారం ఉమ్మడి జిల్లా మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డిలు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జూరాల నుంచి చేపట్టాలంటూ కాంగ్రెస్ కొత్త వాదన తీసుకొస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ అంశంపై ఎప్పుడూ పోరాటం చేయలేదని, పన్నెండేళ్ల తర్వాత ఇప్పుడు గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.27 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.పాలమూరు ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. కృష్ణా నది నీళ్లపై క్లారిటీ కోసమే బీఆర్ఎస్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లిందని, మాజీ మంత్రి హరీష్ రావు ఈ అంశంపై స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు. జూరాల నుంచి సగటున 2530 రోజులే వరద వస్తుందని, అక్కడి నుంచి 90 టీఎంసీలు ఎత్తిపోసే సామర్థ్యం లేదన్నారు. జూరాల నుంచి నీళ్లు తీసుకుంటే 45 గ్రామాలు ముంపుకు గురవుతాయని, 77 వేల ఎకరాల భూసేకరణ అవసరమవుతుందని తెలిపారు. అందుకే శ్రీశైలం సోర్స్‌కు మారామని స్పష్టం చేశారు. శ్రీశైలం వద్ద పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే మూడు సార్లు రిజర్వాయర్లు నింపుకోవచ్చని, ఒక్కసారి 68 టీఎంసీలు వస్తే పాలమూరు ముఖచిత్రమే మారిపోతుందన్నారు. ప్రాజెక్టు 90 శాతం పూర్తయ్యిందని, మిగిలిన పనులు పూర్తి చేసి నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి తదితర ముఖ్య నేతలు ఉన్నారు.

## ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ



**నాగర్‌కర్నూల్, జనవరి 06 (నిజాయితి) :** మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా చాణక్య హైస్కూల్, శ్రీ బాలాజీ హైస్కూల్, శ్రీ అక్షర, దయానంద్ విద్యా మందిర్, శ్రీ సరస్వతి శిశు మందిర్, ఫాతిమా హైస్కూల్, క్రీస్తు జ్యోతి, ప్రజ్ఞ హైస్కూల్ , డిల్లీ ఒలింపియాడ్, మాస్టర్ మైండ్, శిశు వికాస్, సంస్కార్, సన్ షైన్ తదితర ప్రైవేటు పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు, ఆధునిక విద్యా అవసరాలకు అనుగుణంగా రూపొందించిన డిజిటల్ స్టడీ మెటీరియల్స్‌ను ఎమ్మెల్యే గారి ఆత్మీయ కానుకగా క్యాంపు కార్యాలయ సిబ్బంది అందజేశారు. డిజిటల్ యుగంలో విద్యార్థులు పోటీ పరీక్షలు, బోర్డు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో, నాణ్యమైన విద్యా సామగ్రిని అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ముఖ్యంగా జిల్లాకు చెందిన విద్యార్థులు ఐఐటి లో సీటు సాధించాలి అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం విశేషం.

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
బుధవారం, జనవరి 07, 2026



# శుభవార్త చెప్పిన మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్:తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుభవార్త చెప్పారు. ఎన్నాళ్ల నుంచో ఎదురు చూస్తోన్న హెల్త్ కార్డుల జారీపై కీలక ప్రకటన చేశారు. దీంతో పాటు నిమ్స్‌లో పోస్టుల భర్తీ, కొత్త వైద్య పరికరాల ఏర్పాటు గురించి కీలకాంశాలు వెల్లడించారు. రూ.192 కోట్లతో పలు ఆస్పత్రుల్లో ఎంఆర్ఐ యంత్రాలు, రూ.60 కోట్లతో సీటీ స్కాన్, రూ.32 కోట్లతో లైనాక్ యంత్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిమ్స్‌లో న్యూరో సర్జరీ విభాగం, అదనపు వెంటిలేటర్ బెడ్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలానే రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని వెంటిలేటర్లు, డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అసెంబ్లీలో పలువరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి దామోదర రాజనర్సింహ బదులిచ్చారు. రాష్ట్రం ఇప్పటికే హెల్త్ కార్డుల కోసం టెండర్లు ఆహ్వానించిందని.. త్వరలోనే వాటిని జారీ చేస్తామని తెలిపారు. నిమ్స్‌లో 813 పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఈ ఫైలు ఆర్థిక శాఖకు చేరిందని.. అక్కడ నుంచి అనుమతి రాగానే నియామకాలు చేపడతామని ఆయన వెల్లడించారు.నల్గొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్, సూర్యాపేట, సిద్దిపేట ప్రాంతాలతో పాటుగా నగరంలోని గాంధీ, నిలోఫర్, ఉస్మానియా ఆస్పత్రుల్లో రూ.192 కోట్లతో అదనంగా ఎంఆర్ఐ యంత్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అలాగే, రూ.60 కోట్లతో సీటీ స్కాన్, రూ.32 కోట్లతో లైనాక్ యంత్రాలు పెట్టనున్నామని తెలిపారు.నిమ్స్‌లో రూ.18 కోట్లతో కొత్త న్యూరో సర్జరీ విభాగాన్ని ఏర్పాటు చేశామని, 15 కొత్త వెంటిలేటర్ బెడ్లు కూడా సిద్ధం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రస్తుతం 1,770 వెంటిలేటర్లు పనిచేస్తున్నాయని, ఫిబ్రవరి నాటికి మరో 485 వెంటిలేటర్లు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన వెల్లడించారు.రాష్ట్రంలో ప్రస్తుతం 103 డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయని, త్వరలో మరో 73 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఇదిలా ఉంటే ఆధార్ కార్డులు లేవనే కారణంతో ఇతర రాష్ట్రాల రోగులను ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేర్చుకోవడం లేదని, అవి లేకపోయినా వారిని చేర్చుకోవాలని చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ ప్రభుత్వాన్ని కోరారు.

# కాంగ్రెస్ ప్రతిపక్షం లో ఏనాడు ఈ అంశం పై పోరాడలేదు....



వనపర్తి, జనవరి 6, (నిజాయితీ) : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జూరాల నుండి చేపట్టాలని కాంగ్రెస్ కొత్త వాదన తెరమీదకు తీసుకొస్తున్నారని కాంగ్రెస్ ప్రతిపక్షం లో ఏనాడు ఈ అంశం పై పోరాడలేదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం చేపడతాం అన్న కాంగ్రెస్ పార్టీ ప్రకటనలను ఉద్దేశించి మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. పన్నెండేళ్ళ తరువాత ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు గుర్తు వస్తుందని రూ 27 వేల కోట్లు నిధులు ఖర్చు చేయడం జరిగిందని, పాలమూరు ప్రాజెక్టు పై కాంగ్రెస్ నాయకులు కేసులు వేసారని, ఆంధ్రప్రదేశ్ కి ప్రాజెక్ట్ ఆగడానికి ఉప్పందించారన్నారు. జూరాల ను ఎత్తుకోవడమే పాలమూరు కి నీళ్లు ఇవ్వొద్దు అని అసెంబ్లీ లో వాళ్లకు ఇష్టమొచ్చినట్లు పిపిటి ఇచ్చారన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కృష్ణ నీళ్ల పై క్లారిటీ ఇచ్చారని, కృష్ణా నది నీళ్ల పై క్లారిటీ కోసమే ప్రాజెక్టు ల బాట పట్టినమన్నారు. కృష్ణా నీళ్ళు మనకు దక్కకుండా మొదటి నుండి కుట్రలు జరిగాయని, పాలమూరు జిల్లా బాగుపడటానికి నిజాం కాలంలో అనేక ప్రాజెక్టులు చేపట్టారని, నిజాం కాలంలో చేపట్టిన ప్రాజెక్టు లు కేంద్రంలోని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఉమ్మడి ఏపీ లో తెలంగాణ కోసం ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని సిద్ధేశ్వరం దగ్గర కట్టాల్సిన ప్రాజెక్ట్ శ్రీశైలం వద్ద కట్టారన్నారు. కృష్ణా నీళ్లను గ్రావిటీ ద్వారా వాడుకునే వీలు లేకుండా ఉమ్మడి ఏపీ లో ప్రాజెక్ట్ లు కట్టారని, పాలమూరు ను చూసి బాధతో బచావత్ గారు ఇరవై టీఎంసీ లు కేటాయించారని, శ్రీశైలం ప్రాజెక్టు ఇరిగేషన్ కు వాడుకోవడానికి వీలు లేదు అన్నారని ఆయన వివరించారు. 15 టీఎంసీ లు మద్రాస్ మంచినీళ్ళు తీసుకెళ్లారని, తెలుగు గంగ పేరుతో పోతిరెడ్డిపాడు పొక్క పెట్టారని, పోతిరెడ్డిపాడు వద్ద నదిని మలుపుకు పోయే అంత పెద్దది చేశారని, శ్రీశైలం సోర్స్ పెడితే ఎక్కువ నీళ్ల తెలంగాణ వాడుకుంటుందనే కుట్ర వెనకటి నుండి ఉందన్నారు. జూరాలకు వరద వచ్చేది సగటున 25 నుండి ముప్పై రోజులేనని జూరాల నుండి ఇప్పటికే ఆరు లక్షల పై చిలుకు ఎకరాలకు నీళ్ళు వస్తున్నాయని, జూరాల మీద పెట్టిన పంపు లు ఎన్ని రోజులు నడుస్తున్నాయో లెక్క తీయండి అని 45 రోజులకు మించి నడవడం లేదన్నారు. 145 మెగా వాట్ ల పవర్ ఉన్న మోటర్ లు పది నడిపించి జూరాల నుండి 90 టీ ఎంసీ లు ఎత్తిపోయడం అసాధ్యమని అందుకే జూరాల నుండి శ్రీశైలం కు మార్చామని జూరాల నుండి నీళ్ళు తీసుకెళితే 45 గ్రామాలు ముంపు కి గురి అవుతాయని అందుకోసం77 వేల ఎకరాలు భూమి సేకరించాలని ఇవన్నీ సాధ్యం అవుతాయా? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ మంత్రులు తల తోక లేకుండా మాట్లాడుతున్నారని, శ్రీశైలం,సాగర్ ఆంధ్రా ప్రయోజనాలు కాపాడటం కోసమే కట్టారని, శ్రీశైలం వద్ద పాలమూరు ప్రాజెక్టు కడితే మూడు సార్లు రిజర్వాయర్ లు నింపుకోవచ్చున్నారు. 68 టీఎంసీ ల నీళ్ళు ఒక్కసారి వస్తే పాలమూరు ముఖచిత్రం మారిపోతుందని ఇది ఇష్టం లేనటువంటి వారు అనేక రకాలు అడ్డుకుంటున్నారని, ఆంధ్రా నాయకులకు బానిసలుగా మారిన ప్రభుత్వ పెద్దలు విచిత్రంగా మాట్లాడుతున్నారన్నారు. సీఎం కు ఇరిగేషన్ మీద అవగాహన లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి కన్ఫ్యూస్ అయి మందిని తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రాజెక్ట్ తొంబై శాతం పూర్తి చేస్తే మిగిలిన పనులు చేసి నీళ్ళు ఇవ్వాలని అది చేయకుండా ప్రాజెక్టు తప్పు అని మాట్లాడుతున్నారని ఇంతకంటే అవగాహనరాహిత్యం ఉంటుందా? అని ఆయన వివరించారు. లిపాలమూరు జిల్లా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అత్యంత నష్టపోయింది..... మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్లి పాలమూరు జిల్లా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అత్యంత నష్టపోయిందని ఈ జిల్లా గురించి ఎవరు పట్టించుకోలేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 100 శాతం కృష్ణ బేసిన్ లో మహబూబ్ నగర్ జిల్లా ఉన్నదని ఇప్పటికే జూరాల ఎండిపోయిందని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు కి నీళ్లు ఎట్లా తీసుకుపోతారని క్రాప్ హాలీడే ఇచ్చిన జూరాల నుండి 70 టీ ఏం సి నీళ్ళు ఎట్లా తీసుకుపోతారని ఆయన ప్రశ్నించారు. జూరాల ప్రాజెక్టు పూర్తి కావడానికి తెలంగాణ వాదమని రెండు వందల టీ ఏం సి ఉన్న ప్రాజెక్ట్ వదిలి బురద ఉన్న ప్రాజెక్ట్ నీళ్ళు ఎత్తిపోయాలని కాంగ్రెస్ పార్టీ చెప్తుందని పాలమూరు జిల్లా ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్ళు ఇవ్వాలని ఆంధ్రా నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా నీళ్ళు సాధించాలన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు రాజకీయ కోణం కాకుండా జిల్లా బాగు కోసం పని చేయండని ఆయన హితువు పలికారు. లి19 టిఎంసి ల నుండి 11 కి తగ్గించి 9 కి కాంగ్రెస్ కట్టిందిలి .... లిమాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డిలి కాంగ్రెస్ జూరాల నుండి శ్రీశైలం కు ఎందుకు మార్చారు అంటున్నారని ఎందుకు మార్చినమో ప్రజలకు చెప్పినమని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి అన్నారు. 19 టిఎంసి ల నుండి 11 కి తగ్గించి 9 కి కాంగ్రెస్ కట్టిందని జూరాల ప్రాజెక్టు లో నీటి నిల్వ తక్కువగా ఉంటుందని, జూరాల వద్ద పాలమూరు రంగారెడ్డి చేపడితే ఎక్కువ ముంపు ఉండేదని ఆనాడు ఇంజినీర్ లతో ఆలోచించి ప్రాజెక్ట్ సోర్స్ మార్చినమన్నారు. డెబ్బై టీ ఎంసీ ల నీళ్ళు జూరాల నుండి ఎలా తీసుకెళతాం దీనిపై వాస్తవాలను తెలియజేయడానికి ప్రాజెక్ట్ సందర్శన చేపట్టామన్నారు. శ్రీశైలం వద్ద ఫిబ్రవరి,మార్చి వరకు నీటిని ఎత్తిపోయచ్చని కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం వృధా..ప్రజాధనం వృధా అవుతుందని ఇప్పటికే మక్తల్ లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఐదు వేల కోట్లు ఖర్చు పెడితే పాలమూరు ప్రాజెక్టు కింద నీళ్లు ఇవ్వొచ్చన్నారు. కేసీఆర్ గొప్పగా ప్రాజెక్ట్ డిజైన్ చేశారని ప్రస్తుత మంత్రి, ముఖ్యమంత్రి ఇద్దరు అవగాహన లేకుండా ఉన్నారని, జిల్లా నుండి ముఖ్యమంత్రి ఉన్నా ఉపయోగం లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు ప్రాజెక్టు ల మీద దుష్ప్రచారం చేస్తున్నారని బీ ఆర్ఎస్ అధికారంలోకి వస్తె ఆరు నెలల్లోపే మేము నీళ్ళు ఇస్తుండేనన్నారు. సీఎం,ఇరిగేషన్ మంత్రి డైలాగ్ లు కొట్టుడు కాదు ప్రాజెక్టు పూర్తి చేయాలని లేకుంటే జిల్లా ప్రజల తరుపున పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,ఎం.ఎల్.సి నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్ మోహన్ రెడ్డి,మర్రి జనార్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి ఆల వెంకటేశ్వర రెడ్డి, అంజన్న యాదవ్, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాస్ హనుమంత్ నాయుడు, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యమేమీ లేదు



హైదరాబాద్, జనవరి 6: ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మరి ఇంతకీ ఆయన ఎందుకు అలా అన్నారు.. సొంత పార్టీకే ఎందుకు వార్నింగ్ ఇచ్చారు.. పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించ లేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డిఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు.రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని.. జిల్లా స్వరూపం మాత్రం మారొద్దని ప్రభుత్వాన్ని మల్‌రెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్ పెరిగిందన్నారు. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవరూ అమ్మడం లేదన్నారు. ఫార్మాసిటీపై పోరాటం చేసినందుకే గతంలో తనను కేసీఆర్ ఓడగొట్టారని మల్‌రెడ్డి చెప్పారు. నాటి ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఫార్మాసిటీ వచ్చి ఉంటే 50 కిలోమీటర్ల మేర పొల్యూ?షన్ అయ్యేదన్నారు.

# ఆ ప్రాజెక్ట్ పూర్తి చేయకపోతే కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం



మహబూబ్‌నగర్, జనవరి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు ప్రజలు వలసలు పోయింది గత కాంగ్రెస్ పాలనలోనేనని ఆరోపణలు చేశారు. (మంగళవారం) మహబూబ్ నగర్‌లో శ్రీనివాస్‌గౌడ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు శ్రీనివాస్‌గౌడ్. జూరాల ప్రాజెక్టు పూర్తి చేశారంటే.. అది బీఆర్ఎస్ పుణ్యమేనని చెప్పుకొచ్చారు.స్వల్ప నీటి లభ్యత ఉన్న జూరాల వద్దని 306 టీఎంసీల నీటి లభ్యత ఉన్న శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సోర్సుగా మార్చామని స్పష్టం చేశారు.పాలమూరు లిఫ్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తాము ప్రయత్నించామని చెప్పుకొచ్చారు. ఈ విషయం కాంగ్రెస్ నేతలకు కనిపించటం లేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. అన్ని రాజకీయ పార్టీ నేతలతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులను సందర్శిద్దామని పేర్కొన్నారు. తమ హయాంలో చేసింది తప్పని తేలితే రాజకీయాల నుంచి వైదొలగుతామని సవాల్ విసిరారు.వంద కిలోమీటర్ల దూరం బ్యాక్ వాటర్ ఉన్న సోర్సే ముఖ్యమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పేరు చిరస్థాయిగా ఉండాలంటే పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పదిశాతం పనులు పూర్తి చేయాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి భేషజాలానికి పోవద్దని కోరారు. కాంగ్రెస్ సర్కార్ పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే తాము పోరాటం చేస్తామని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.ఆ పథకం అట్టర్ ఫ్లాఫ్: లక్ష్మరెడ్డినారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం అట్టర్ ఫ్లాఫ్ అని..ప్రజాధనం వృధనేనని మాజీమంత్రి లక్ష్మరెడ్డి విమర్శలు చేశారు. 47 గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదంతో పాటు తక్కున నీటి లభ్యత కారణంగానే జూరాల నుంచి పాలమూరు లిఫ్టును శ్రీశైలానికి మార్చినట్లు తెలిపారు. ఉన్న ఆయకట్టుకు నీరు ఇవ్వలేని జూరాల నుంచి కొత్త ప్రాజెక్టుకు నీళ్లు ఎలా ఇస్తామని ప్రశ్నించారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసత్యాలు మాట్లాడారని ధ్వజమెత్తారు. ఇలాంటి సీఎం, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ తెలంగాణ రాష్ట్రంలో ఉండటం ప్రజల దౌర్భాగ్యమని విమర్శలు చేశారు. హరీశ్‌రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పని నిరూపిస్తే తాము కాంగ్రెస్‌కు మద్దతిస్తామని సవాల్ విసిరారు. తాము అధికారంలోకి వచ్చి ఉంటే ఆరునెలల్లో పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. మొబిలైజేషన్ అడ్వాన్సులతో కాంగ్రెస్ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని లక్ష్మరెడ్డి ఆరోపణలు చేశారు.

# సంక్రాంతికి శివార్ల నుంచి ఆర్టీసీ సర్వీసులు




హైదరాబాద్: సంక్రాంతి పండుగ(కు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత() తెలిపారు. స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో సోమవారం పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్..ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం() ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు. సౌత్‌జోన్, సుల్తాన్ బజార్ రాజేంద్రనగర్ ఏసీపీలు_.లక్ష్మణ్, _.శ్రీనివాస్, డి.సుధీర్‌రెడ్డి, ఆర్టీసీ అధికారులు మహాంకాళి, ఎన్.జానకిరాం, ట్రాఫిక్ సీఐలు వి.మదన్‌లాల్, జి.బాలకృష్ణ పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జీడిమెట్లలో గంజాయి బ్యాచ్ వీరంగం

మేడ్చల్, జనవరి 6: జిల్లాలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి బ్యాచ్ వీరంగం సృష్టించింది. ఆ ప్రాంతంలో గంజాయి బ్యాచ్ ఆగడాలు రోజు రోజుకు శృతిమించి పోతున్నాయి. కొంతమంది గంజాయిని సేవించి చుట్టుపక్కల వారి పట్ల అసభ్యరీతిలో ప్రవర్తించడం కలకలం రేపుతోంది. గంజాయి బ్యాచ్ హల్‌చల్‌తో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎన్ అబశ్రీశ్రీఎల్‌బీనగర్‌లో గత అర్ధరాత్రి గంజాయి బ్యాచ్ దారుణానికి పాల్పడింది. హనుమాన్ టెంపుల్ వద్ద గంజాయి తాగుతున్న పవన్ కళ్యాణ్ (20), సంఘీ(20) అనే యువకులను కాలనీకి చెందిన మహిళలు నిలదీశారు.దీంతో గంజాయి మత్తులో ఆ ఇద్దరు యువకులు రెచ్చిపోయారు. తమను నిలదీసిన ఇద్దరు మహిళలను విచక్షణారహితంగా చితకబాదారు. వీరి దాడిలో ఆ ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన కాలనీ వాసులు గాయపడ్డ మహిళలను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే ఇద్దరు గంజాయి బ్యాచ్ యువకులను పట్టుకుని దేహశుద్ధి చేసి.. ఆపై పోలీసులకు అప్పగించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే తమ కాలనీలో గంజాయి బ్యాచ్ ఆగడాలు పెరిగిపోతున్నాయని.. వారి బారి నుంచి తమను రక్షంచాలని.. గంజాయిని అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మృత్యుపాశాలుగా మాంజాలు

హైదరాబాద్: సంకాంత్రి పండుగ అంటే గుర్తు వచ్చేది ముత్యాల ముగ్గులు, హరిదాసుల పాటలు, పండుగ సెలవులు. వీటికి తోడు అతి ముఖ్యంగా చెప్పుకోదగింది పతంగులు. అయితే మన గాలిపటంతో ఇతరులు ఎగురవేసే గాలిపటాన్ని తెగ్గోస్తే అదో సరదా. ఆ సరదా తీరాలంటే దానికి మాంజా కావాలి. సాధారణంగా మాంజా తయారీలో సీసం పౌడర్‌ను వినియోగిస్తారు. దీనివల్ల



మనుషులకే కాక పశుపక్ష్యదులకు కూడా ఎంతో ప్రమాదం. మాంజా ప్రమాదమని తెలిసినా సాధారణ మాంజానే కాక చైనా మాంజా(జష్ట్రుఱఅఖ మీఖఅఓఖ)లను కూడా వాడుతుంటారు.గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలుఈ మంజాలపై నిషేధం ఉన్నప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా వీటి విక్రయాలు జరుగుతున్నాయి. ఏవైనా ప్రమాదాలు సంభవించినప్పుడు కొద్ది రోజులు హల్‌చల్ చేసే అధికారులు అది కాస్తా సద్దుమణగగానే ఆ విషయాన్ని గాలికి వదిలేస్తారు. దీనితో యధేచ్ఛగా మాంజాల విక్రయాలు జరుగుతున్నాయి. ఒకరి సరదా మరొకరి ప్రాణాల మీదకు వస్తుంది. ఈమ?ధ్య కీసరలో మాంజా వల్ల ఓ యువకుడి గొంతు తెగిన ఘటన మరువక ముందే డిసెంబరు 29న నవాబ్‌సాబ్‌కుంటకు చెందిన జమీల్ బైక్‌పై వెళుతుండగా శంషీర్‌గంజ్ వద్ద చైనా మాంజా అడ్డుపడటంతో అతడి గొంతును కోసేసింది.మనల్ని మనం కాపాడుకోవాలిఇలాంటి మాంజాల వల్ల అనేకమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతుంటారు. ద్విచక్ర వాహనాల ముందు చిన్నారులను కూర్చోబెడుతుంటారు. ఇది మారీ ప్రమాదం. సంక్రాంతి సమీపిస్తుండడంతో పిల్లలు, పెద్దలు పోటాపోటీగా గాలిపటాలను ఎగురవేస్తుంటారు. దీనితో తెగిపోయిన మాంజా భవనాల మధ్య వేలాడుతుంటుంది. దీనిని గమనించకుండా వాహనదారులు వెళుతుండటంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అందువల్ల ద్విచక్రవాహనంపై వెళ్లేటప్పుడు మెడకు ఖర్చీఫ్ కట్టుకుని, తలపై హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.

# ప్రజా పోరాటాలతోనే పార్టీ బలోపేతం

రామగిరి,06 : ప్రజా పోరాటాతోనే పార్టీ బలోపేతం అవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మంగ ళవారం నఅల్లగొండ పట్టణంలోని ఏం ఎస్ గార్డెన్‌లో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాన్ వెస్లీ మాట్లాడు తూ.. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని, ముఖ్యంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించాల న్నారు. పేద ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ ఎర్రజెండా అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాల న్నారు. ప్రపంచంపై పెత్తనం చెలాయించేందుకు అమెరికా ప్రయత్నిస్తుందఅబశ్రీశ్రీని, అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు మదురో




దంపతులను అరెస్ట్ చేసిందని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమలను తిప్పికొట్టాలన్నారుసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో అప్పులు చేసి దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు బలమైన ప్రజా పోరాటాలు చేయాలన్నారు. భవిష్యత్ దేశానికి కమ్యూనిస్టులు అవసరమన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా అభిమానం గెలుచుకోవాలన్నారు.నల్లఅబశ్రీశ్రీగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు చేసి జిల్లాను ముందు భాగాన ఉంచుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. నల్లఅబశ్రీశ్రీగొండ జిల్లాలో సాగు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎల్‌బీసీకి నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. డిండి ప్రాజెక్టు పూర్తి చేయాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసేందుకు నిధులు కేటాయించాలన్నారు. రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధి, సంక్షమం కోసం నిధులు కేటాయించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బుధవారం, జనవరి 07, 2026
TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ఏపీలో పోలీసుల ఆపరేషన్



**తిరుపతి జిల్లా, జనవరి6 :** తిరుపతి జిల్లాలోని వడమాలపేట మండలంలో ఎస్ఐ హరీశ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా రేషన్ బియ్యం పట్టుకున్నారు. పుత్తూరు నుంచి వడమాలపేట మీదుగా రేణిగుంట వైపు అక్రమంగా రేషన్ బియ్యాన్ని ఓ లారీలో తరలిస్తున్నట్లు సమాచారం అందింది. ఈమేరకు పోలీసులు సోదాలు జరిపి భారీగా అక్రమ రేషన్ బియ్యా న్ని పట్టుకున్నారు.అక్రమ రేషన్ బియ్యం పట్టివేతవడమాలపేట టోల్‌ప్లాజా వద్ద ఎస్ఐ హరీష్ నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. పోలీసులు ఐచర్ లారీ (ఏపీ 21 టీ 7850)ను ఆపి తనిఖీ చేశారు. ఈ లారీలో 500 బస్తాలు, అంటే సుమారు 25 టన్నుల అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు.పట్టుబడిన రేషన్ బియ్యంఈ అక్రమ రేషన్ బియ్యం స్థానిక ఎమ్మార్వో , డీటీ అధికారులతో కలిసి పట్టుకున్నారు. స్వాధీనం చేసిన బియ్యం స్థానిక ఎమ్మార్వో, డీటీ అధికారులకు అప్పగించారు. అనంతరం ఈ రేషన్ బియ్యాన్ని పుత్తూరు రేషన్ గోడౌన్‌కు తరలించారు.లారీ డ్రైవర్ అరెస్టుడ్రైవర్ సతీష్ (30), తండ్రి మనోహరన్ అనే వ్యక్తి తిరుత్తణి తాలూకా, తిరువల్లూరు జిల్లా (తమిళనాడు)కు చెందినవారిగా గుర్తించారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.రేషన్ బియ్యాన్నిఅక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందజేయాలని ఎస్ఐ హరీశ్ సూచించారు.

# పర్యావరణ పరిరక్షణలో ఏపీకి కొత్త దిశ



**అమరావతి, జనవరి 6 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' ప్రాజెక్ట్‌పై ఏపీ సచివాలయంలో (బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ లక్ష్యాలు, అమలు విధానం, కాలపరిమితి, పర్యావరణ ప్రయోజనాలపై విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన శాఖల సమన్వయం, నిధుల వినియోగం, దశల వారీ కార్యాచరణపై మాట్లాడారు. 2030 నాటికి గ్రీన్ వాల్ నిర్మాణ లక్ష్యంఅధికారుల వివరాల ప్రకారం, ఈ ప్రతిష్ఠాత్మక పర్యావరణ ప్రాజెక్ట్‌ను 2030 నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా నిర్దేశించారు. రాష్ట్రంలోని 1,034 కిలోమీటర్ల తీరప్రాంతం వెంట 5 కిలోమీటర్ల వెడల్పుతో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ గ్రీన్ వాల్ ద్వారా తీరప్రాంతాలను పర్యావరణ పరంగా బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన సహజ వనరులు అందుబాటులో ఉంచడం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు.తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల నుంచి రక్షణఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్‌ను జీవన పర్యావరణ కవచంగా అభివర్ణించారు. తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల, తీర ప్రాంత కోత వంటి ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను, భూభాగాన్ని రక్షంచడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రత్యేకంగా తీరప్రాంత గ్రామాలు ఎదుర్కొంటున్న పర్యావరణ ప్రమాదాలకు ఇది దీర్ఘకాలిక పరిష్కారంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆంధ్రప్రదేశ్‌కు పర్యావరణ పరంగా మైలురాయిగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. శాస్త్రీయ పద్ధతులు, నిపుణుల సూచనలతో ఈ ప్రాజెక్ట్ అమలు చేయాలని స్పష్టం చేశారు.జీవవైవిధ్యం, జీవనోపాధి పెంపే లక్ష్యంఈ ప్రాజెక్ట్ ద్వారా కేవలం పర్యావరణ రక్షణే కాకుండా, జీవవైవిధ్యాన్ని పెంపొందించ డం, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు సృష్టించడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. మత్స్యకారులు, తీరప్రాంత రైతులు, అటవీ ఆధారిత జీవనోపాధులపై ఆధారపడే వర్గాలకు ఈ ప్రాజెక్ట్ ద్వారా లాభం చేకూరుతుందని వివరించారు.ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్‌వాల్ నుంచి ప్రేరణఈ ప్రాజెక్ట్ రూపకల్పనకు ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్‌వాల్ నుంచి ప్రేరణ పొందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రధానంగా మడ అడవులు (మ్యాంగ్రోవ్స్), సరుగుడు ఉప్పు తట్టుకునే ఇతర చెట్ల జాతులు నాటడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇవి తీర ప్రాంతాల్లో మట్టి కోతను అడ్డుకోవడంలో, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకంగా పనిచేస్తాయని అధికారులులు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతీలాల్ దండే, ప్రిన్సిపల్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పీవీ చలపతి రావు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# పరకామణి కేసులో పోలీసులకు హైకోర్టు షాక్




**అమరావతి, జనవరి 6:** ఏపీలో సంచలనం సృష్టించిన పరకామణి కేసులో ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసుపై (మంగళవారం) హైకోర్టులో విచారణకు రాగా.. కేసు దర్యాప్తులో ముందుకు సాగాలని సీఐడీ, ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. కౌంటింగ్ అంశంలో టేబుల్ ఏర్పాట్లపై సూచనలివ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది.నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ నివేదికలో స్పష్టంగా ఉందని.. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చోరీ కేసు మినహా సీఐడీ, ఏసీబీ దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగించుకోవచ్చని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను హైకోర్టు ఎల్లుండికి (జనవరి 8) వాయిదా వేసింది.కాగా.. ఈ కేసులో అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌తో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులను పరిశీలించిన ఎస్ఐ లక్ష్మ రెడ్డికి కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ముగ్గురు పోలీసు అధికారులను పోలీస్ శాఖ వీఆర్‌కు పంపించింది. అయితే ఈ కేసుతో ప్రమేయం ఉన్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలతో ఈ ముగ్గురిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను తారుమారు చేశారనే అభియోగాలు ఎదుర్కుంటున్న వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేస్తారా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# కోనసీమ జిల్లా గ్యాస్ లీక్ ఘటన అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు



**కోనసీమ జిల్లా , జనవరి 6 :** కోనసీమ జిల్లాలోని ఇరుసు మండలో గల మలికిపురం మండలంలో ఓఎన్‌జీసీ డ్రిల్ సైట్ నుంచి (సోమవారం) గ్యాస్ లీకైన విషయం తెలిసిందే. ఇరుసుమండలో పైప్‌లైన్ నుంచి గ్యాస్ ఎగజిమ్మింది. గ్యాస్ ఎగజిమ్మడంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. అయితే, ఓఎన్‌జీసీ డ్రిల్ సైట్ నుంచి లీకైన గ్యాస్ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. (బుధవారం) ఏపీ సచివాల యంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాని ఆదేశాలు జారీ చేశారు. సురక్షత ప్రాంతాలకు ప్రజలను తరలించా లని కలెక్టర్‌కు ఆదేశిం చారు. ఓఎన్‌జీసీ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి సాంకేతిక నిపుణులతో మంటలను అదుపులోకి తీసుకురావాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ ఘటనపై ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తున్నా మని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సుమారు 25 శాతం గ్యాస్ ప్రెజర్ తగ్గిందని మంత్రికి తెలిపారు అధికారులు. ఢిల్లీ నుంచి ఘటనాస్థలానికి నిపుణుల బృందం వఅబశ్రీశ్రీచ్చిందని వెల్లడించారు.ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు వాటరింగ్ చర్యలు చేపనట్లు వివరించారు. (బుధవారం) సాయంత్రానికి మంటలు అదుపులోకి వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. అవసరమైన చోట్ల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఆహార పదార్థాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అవసరమైతే అదనపు వనరులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# వైసీపీ పాలనలో గేట్లకు గ్రీస్ పెట్టిన పాపానపోలేదు



**అనంతపురం:** గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే సుబ్బరాయసాగర్‌కి నీటి విడుదలలో ఆలస్యమైందని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలోని లక్ష్మనగర్‌లో గల తన నివాసంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. సుబ్బరాయసాగర్ ప్రాజెక్ట్‌కి ఎప్పుడో నీరు రావాల్సి ఉదన్నారు. గత వైసీపీ పాలకులు.. కనీసం గేట్లకు గ్రీస్ పెట్టిన పాపానపోలేదన్నారు. గేటు సమస్యతో ఈ దపా నీటి పంపిణీలో ఆలస్యమైందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే డ్యాంల గేట్ల మరమ్మతులకు నిధులు విడుదల చేసిందన్నారు.ఉమ్మడి జిల్లాలోని డ్యాంల గేట్ల మరమ్మతుల బాధ్యతలను జలవనరుల నిపుణుడు కన్నయ్యనాయుడు వంటి వారికి అప్పగించాలన్నారు. టెండర్ల ద్వారా నిధులు దుర్వినియోగమయ్యే అవకాశం ఉందన్నారు. ఎంపీఆర్ సౌత్‌నాల్‌కు రూ.89 లక్షల నిధులతో మరమ్మతులు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఎంఆర్‌పీ నుంచి సౌత్ నాల్‌కి సజావుగా నీరు వెళ్తోందన్నారు. కాలువలో 280 క్యూసెక్కుల ప్రవాహం ఉంటేనే పుట్లూరు చెరువుకు నీరు చేరుతుందన్నారు. ఎగువ ప్రాంత రైతులు అనవసరంగా గేట్లు ఎత్తి నీరు వాడుకుంటున్నారన్నారు. ఈ విషయంపై అధికారులతో చర్చించామన్నారు. మరోసారి మాట్లాడి, నీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.కేతిరెడ్డిపై ఫైర్.ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై జేసీ ప్రభాకర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. హెచ్చెల్సీ నీటిపై తుంపెర డీప్‌కట్ వద్ద జరిగిన ఘటనను తెలుసుకుని మాట్లాడాలన్నారు. తాడిపత్రిలోని నివాసంలో ఆయన మాట్లాడు తూ.. తుంపెర డీప్‌కట్ వద్ద కాలువకు అడ్డం వేసిందెవరన్న విషయం తెలుసుకోకుండా మాట్లాడడం మంచిదికాదన్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం మంచిదే గానీ, వాస్తవాలు తెలిపి ఉండుంటే సంతోషించేవారమన్నారు. ధర్మవరం() ప్రాంతానికి చెందిన రైతులు అడ్డు వేగా.. కలెక్టర్ తీసి వేయించా రన్నారు.తద్వారా నీరంతా చిత్రావతి నదిలోకి వెళ్లిపోయిం దన్నారు. ఏమీ తెలుసుకోకుండా మాట్లాడడం సరికాదని హితవు పలికారు. 'నీ చిన్నాన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన కొడుకులు ఎక్కడికెళ్లారు? వచ్చి.. రాజకీయాలు చేయండి. మూడేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి వస్తే చూస్తాం.. చేస్తాం.. అని చెప్పడం కాదు. అధికారం ఉన్నా.. లేకపోయినా ఒకేవిధంగా ఉండాలి. వైసీపీ అధికారంలో ఉన్నపుడు మేం రాజకీయం చేశాం. మీ మాదిరి మూడేళ్ల తర్వాత చేస్తాం.. చూస్తాం.. అనలేదు. పదేళ్లుగా గన్‌మెన్ లేకుండా తిరుగుతున్నాం. మీరు గన్‌లు పెట్టుకుని తిరుగుతున్నార'న్నారు.

# ఏసీఏ కీలక నిర్ణయం ఉమెన్ టీమ్ మెంటార్‌గా మిథలి రాజ్



**విజయవాడ, జనవరి 6 :** ఏడాది కాలంలో ఏసీఏను ఎంతో అభివృద్ధి చేశామని ఏసీఏ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. ఇవాళ (మంగళవారం) విజయవాడలో ఏసీఏ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఏసీఏ సెక్రటరీ సానా సతీశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.... విశాఖపట్నం స్టేడియాన్ని పునరుద్ధరణ చేశామని తెలిపారు. ఏ గ్రౌండ్‌లానే బీ గ్రౌండ్‌లో కూడా రెస్ట్ రూమ్స్ పెట్టబోతున్నామని వెల్లడించారు. విశాఖ స్టేడియంలో ఛైర్స్ మారుస్తున్నామని వివరించారు. మిథలిఅబశ్రీశ్రీ రాజ్‌ను ఉమెన్ టీమ్ మెంటార్‌గా నియమించబోతున్నామని వెల్లడించారు కేశినేని శివనాథ్.ఏసీఏ చరిత్రలో ఈ ఏడాది జరిగినన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు గతంలో ఎన్నడూ జరగలేదని చెప్పుకొచ్చారు. ఉమెన్స్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు కూడా జరిగాయని తెలిపారు. మహిళా క్రికటర్ల పేర్లు రెండు గేట్స్‌కి పెట్టామని వెల్లడించారు. త్వరలో మహిళా క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సెంటర్‌గా మంగళగిరి స్టేడియాన్ని మార్చబోతున్నామని తెలిపారు. బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ లాగా మూలపాడును డెవలప్‌మెంట్ చేయబోతున్నామని వివరించారు. కడప స్టేడియం మౌలిక వసతులు సరిగా లేవని చెప్పుకొచ్చారు. అక్కడ రూమ్స్ నిర్మించబోతున్నామని తెలిపారు. రూరల్ టాలెంట్ సెర్చ్ పేరుతో రూరల్ క్రికెటర్స్‌ను వెలికితీసి కోచింగ్ క్యాంప్‌లను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విదేశీ కోచ్‌ను ఆంధ్ర టీమ్‌కి నియమించబోతున్నామని వివరించారు. వరల్డ్ కప్ సమయంలో మహిళా క్రికటర్స్‌ను మంత్రి నారా లోకేశ్ ఎంకరేజ్ చేశారని తెలిపారు. ఆ టీమే వరల్డ్ కప్ గెలవడం అనందంగా ఉందని కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులు నిర్లక్ష్యం



**అమరావతి, జనవరి 6:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమపై జగన్, వైసీపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లలో రాయలసీమకు ఏం చేశావని అక్కడి ప్రజలే జగన్‌ను అడుగుతున్నారన్నారు. రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. ఐదు సంవత్సరాల పాలనలో సినిమా సెట్టింగులు వేసి ఉత్తుత్తి ప్రాజెక్టులు ప్రారంభించారంటూ ఫైర్ అయ్యారు.ఏ ప్రాజెక్ట్ చెప్పినా గుర్తొచ్చేది వారే.రెండు రోజులు నుంచి వైసీపీ కరపత్రికలో అబద్దాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ ప్రజలు మరింత ఆలోచనపరులని, దిట్టలని. జగన్ అబద్దాలను వారు నమ్మరన్నారు. రాయలసీమ కోసం ఎన్టీఆర్ దూరదృష్టితో వ్యవహరించారని గుర్తుచేశారు. రాయలసీమ కరువుకు సాగునీరే శాశ్వత పరిష్కారమని ఎన్టీఆర్ వాటిని ప్రారంభించారని.. చంద్రబాబు వాటిని కొనసాగించారన్నారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు రిజర్వాయర్ పేరు చెప్పినా గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులే అని స్పష్టం చేశారు. ఏ జలాశయం చూసినా జలకళతో ఉట్టిపడుతున్నాయన్నారు. రిజర్వాయర్లు కళకళ.ఒక సీజన్‌కు నీటిని ఉపయోగించుకున్నాక కూడా ప్రాజెక్టులలో 86 శాతం నీరు నిలువ ఉందని తెలిపారు. 79 శాతం రాయలసీమలో నీటినిల్వ రెండవ క్రాంప్ కోసం నిలువ ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రిజర్వాయర్లు కళకళలాడేవని.. నేడు చంద్రబాబు పాలనలో కూడా అలానే ఉన్నాయని చెప్పారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి హంద్రీనీవాకు చెందిన 3500 క్యూసెక్కుల నీటిని ఎందుకు పంపింగ్ చేయలేదని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే మడకశిరకు కృష్ణా నీటిని తీసుకువెళ్ళామని చెప్పారు.ఐదేళ్లలో నిర్లక్ష్యం.2019 - 24లో ఐదేళ్లలో రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన సంవత్సరన్నరలో రూ.3140 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రాయలసీమ ప్రాజెక్టులు ఐదేళ్లలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఫించా ప్రాజెక్టు తెగిపోయి దాని ప్రభావం అన్నమయ్యపై పడుతుందని చెప్పినా జగన్ పట్టించుకోలేదని మండిపడ్డారు. వైసీపీ నేతల ఇసుక దోపిడీ కోసం ఫించా నుంచి వచ్చిన నీటితో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రాయలసీమకు వెళ్లి ఎవ్వరినైనా పరామర్శించారా అంటూ నిలదీశారు.ఆ ప్రాజెక్ట్‌కు ఒక్క రూపాయి ఇవ్వలేదు.నాడు చంద్రబాబు ఊరువాడా తిరిగి బాధితులకు భరోసా, ధైర్యం ఇచ్చారన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రుంగిపోయిందని అధికారులు చెపితే ఎందుకు పట్టించుకోలేదని జగన్‌ను నిలదీశారు. ఘోరకల్లు రిజర్వాయర్‌లో నీటిని నింపితేనే మిగిలిన ప్రాజెక్టులు నిండుతాయని.. అయినా ఆ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని... అలాంటిది జగన్ ఎలా రాయలసీమ గురించి మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పదింతల మూల్యం చెల్లించక తప్పదు




**అమరావతి :** వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా సెల్వమణి ఏపీకి చెందిన అధికారులను హెచ్చరించారు. వైసీపీధికారంలోకి వస్తుందని అప్పుడు కూటమికి సహకరిస్తున్న అధికారుల ందరూ పదింతలు మూల్యం చెల్లించక తప్పదని ఘాటుగా వ్యాఖ్యనించారు. నెల్లూరు జైలులో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , వెంకట రాంరెడ్డిని పరామర్శించారు. జైలు బయట ఆమె మీడియాతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ జైలులు పెడుతుందని, రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన కొనసాగుతుందని ఆరోపించారు. 16 నెలల కాలంలో 16 మందిపై కేసులు వేసి వేధింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. చేయని తప్పుకు పిన్నెల్లి సోదరులను జైలులో పెట్టించి కోర్టు ఆదేశాలను సైతం పక్కనపెట్టి సక్రమంగా భోజనం అందించడం లేదని పేర్కొన్నారు.తాము అధికారంలోకి ( వైసీపీ ) అన్నీ తిరిగి ఇస్తామని వెల్లడించారు. పోలీసు వ్యవస్థ ఖాకీ చొక్క బదులు పచ్చ చొక్కా వేసుకుని తిరుగుతుందని దుయ్యబట్టారు. రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని, మహిళలపై దౌర్జన్యాలు, హత్యల వల్ల రాష్ట్రం పరువు పోతుందని ఆరోపించారు. కేంద్రం ఇచ్చిన నేర నివేదికలో ఏపీకి 31వ ర్యాంకు ఇచ్చిందని, దీన్నిబట్టి రాష్ట్రంలో నేరాల పరిస్థితి ఎలా ఉందో అర్ధమవుతుందని వ్యాఖ్యనించారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమిదే



**విశాఖపట్నం, జనవరి 06:** భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత తమదేనంటూ ప్రచారం చేస్తున్న వైసీపీకి ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ మంగళవారం విశాఖపట్నంలో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమిదేనని ఆయన స్పష్టం చేశారు. అందులో ఏ మాత్రం సందేహం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అరాచకం సృష్టించి.. సంపద లేకుండా చేశారని మండిపడ్డారు. ఇప్పుడన్నీ తామే చేశామని వైసీపీ నేతలు చెబుతారని ఆయన వ్యంగ్యంగా అన్నారు.భోగాపురం ఏయిర్‌పోర్టు వల్ల మంచి జరుగుతుందని.. దీనిని స్వాగతించాలని వైసీపీ నేతలను తాను కోరుతున్నామని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల నీటి ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల వాటా సమస్యలు పరిష్కరిం చుకోవడానికి ట్రిబ్యునల్స్ ఉన్నాయని గుర్తు చేశారు. బచావత్ ట్రైబునల్ కూడా సమావేశమైందన్నారు.ఏదైనా రాష్ట్రాలో నీటి సమస్యలు, అభ్యంతరాలు ఉంటే.. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెబుతారని వివరించారు. ఆ సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్క రించుకోవాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా కొన్ని కొత్త ప్రాజెక్టులను ప్రకటించిందన్నారు. అలాగే పాత ప్రాజెక్టులను పూర్తి చేసుకొని ముందుకు వెళ్తోందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నాల్ పూర్తి చేసి.. కుప్పం వరకు నీళ్ల అందిస్తామని ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ప్రకటించారు. త్వరలోనే పురుషోత్తపట్నం పూర్తి స్థాయి పనులు ప్రారంభమవుతాయని.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టులన్నీ పూర్తయితే.. ఏపీ సమగ్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని రాష్ట్ర బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# స్టాలిన్ ప్రభుత్వానికి షాక్ కార్తీక దీపం వెలిగించడానికి అనుమతి



**తమిళనాడు :** తమిళనాడులోని తిరుపరంకుంద్రం కొండపై కార్తీక దీపం వెలిగించే విషయంలో అధికార డీఎంకే ప్రభుత్వానికి ఊహించని షాక్ తగిలింది. మద్రాస్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. తిరుపరంకుంద్రం కొండపై దీపం వెలిగించేందుకు హిందువులకు అనుమతి ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. స్టాలిన్ ప్రభుత్వ వైఖరిని న్యాయమూర్తులు తప్పుబట్టారు. సింగిల్ బెంచ్ తీర్పును అమలు చేయకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అల్లర్లు జరుగుతాయని కారణం చూపి కొండపై కార్తీక దీపం వెలిగించకుండా ఆపడం సరికాదని జస్టిస్ జీ జయచంద్రన్, జస్టిస్ కేకే రామకృష్ణన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మండిపడింది. కార్తీక దీపం వెలిగించే సమయంలో భక్తులకు పరిమితంగానే అనుమతి ఉంటుందని న్యాయమూర్తులు వెల్లడించారు. అది కూడా పురావస్తు శాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని వారు తెలిపారు.కోర్టు తీర్పును పట్టించుకోని స్టాలిన్ ప్రభుత్వం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరు ప్రసిద్ధ క్షేత్రాలలో మధురై సమీపంలో ఉన్న తిరుపరంకుంద్రం మొదటిది. కార్తీక మాసంలో ఇక్కడి కొండపై దీపం వెలిగించడం అనాదిగా వస్తున్న ఆచారం. అయితే, ఈ స్థలం గత కొంత కాలం నుంచి వివాదంలో చిక్కుకుంది. అదే కొండపై సికందర్ బాదుషా దర్గా ఉండటంతో ఆ కొండ మొత్తం వక్ఫ్ బోర్డుకు చెందినదని, అక్కడ హిందువులు దీపం వెలిగించడానికి వీల్లేదని దర్గా కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది.దీంతో విషయం మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్‌కు చేరింది. సింగిల్ బెంచ్ హిందువులకు సానుకూలంగా తీర్పును ఇచ్చింది. అయితే, ఆ తీర్పును వ్యతిరేకిస్తూ స్టాలిన్ ప్రభుత్వం డివిజన్ బెంచ్ ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం విచారణ జరిపిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించింది. స్టాలిన్ ప్రభుత్వానికి చివాట్లు పెట్టింది. హిందువులకు కార్తీక దీపం వెలిగించుకునే అవకాశం కల్పించింది

# కోర్టు ఉద్యోగులకు ఎన్నికల డ్యూటీలు- హైకోర్టు సీరియస్- మున్సిపల్ కమిషనర్ ఏం చెప్పారంటే



**మహారాష్ట్ర :**మహారాష్ట్ర లో మరికొద్ది రోజుల్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల డ్యూటీ కోర్టు ఉద్యోగులకు కూడా కేటాయించడం తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. అనేక మంది కోర్టు ఉద్యోగులు స్పంది ంచి, విధులు కేటాయించడంపై మండిప డ్డారు. దీంతో ఆ వ్యవహారం తీవ్రంగా మారడంతో బాంబే హైకోర్టు సుమోటోగా పిటిషన్ నమోదు చేసింది. సోమవారం విచారణ చేపట్టగా, మున్సిపల్ కమిషనర్ భూషణ్ గగరాణి స్వయంగా కోర్టుకు హాజరయ్యారు.అయితే ఏర్పాట్లలో భాగంగా కోర్టు ఉద్యోగులకు పొరపాటున ఎన్నికల డ్యూటీ కేటాయించినట్లు ముంబయి మున్సిపల్ కమిషనర్, జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి భూషణ్ గగరాణి బాంబే హైకోర్టుకు వివరణ ఇచ్చారు. అయితే ఆ వివరణను హైకోర్టు అంగీకరించలేదు. ఈ అంశంపై ఎలాంటి తాత్కాలిక ఉపశమనం ఇవ్వకుండా కేసు విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.హైకోర్టు ఆదేశాల మేరకు భూషణ్ గగరాణి తన వ్యక్తిగత అఫిడవిట్‌ను న్యాయవాది ద్వారా కోర్టుకు సమర్పించారు. ఇందులో గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలపై తనకు స్పష్టమైన అవగాహన లేకపోవడంతోనే అనుకోకుండా ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. ఇది తన పొరపాటేనని అంగీకరించారు. అయితే ఈ అఫిడవిట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి హైకోర్టు నిరాకరించింది.అసలు ఏం జరిగింది?ముంబయిలో జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ భూషణ్ గగరాణి. నగరంలోని అన్ని లోయర్ కోర్టుల ఉద్యోగులను ఎన్నికల విధులకు హాజరుకావాలని ఆదేశిస్తూ డిసెంబర్ 22న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అన్ని దిగువ న్యాయస్థానాలకు లేఖలు పంపించారు. అయితే ఈ లేఖపై ప్రధాన మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కోర్టు ఉద్యోగుల విషయంలో ఇప్పటికే హైకోర్టు ఒక పరిపాలనా నిర్ణయం తీసుకుందని, న్యాయస్థాన సిబ్బందికి ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌లను కోరిన విషయాన్ని గుర్తు చేశారు.అయినప్పటికీ, డిసెంబర్ 29న మున్సిపల్ కమిషనర్ మరో లేఖ రాసి కోర్టు ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థనను తిరస్కరి స్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తికి తెలియజేశారు. దీంతో ఈ వ్యవహారం మరింత తీవ్రమైంది. ఈ అంశాన్ని అత్యంత సీరియ స్‌గా తీసుకున్న హైకోర్టు, అదే రోజు రాత్రి 8 గంటలకు అసాధారణ నిర్ణయం తీసుకుంది. ప్రధాన న్యాయమూర్తి మలబార్ హిల్‌లోని అధికార నివాసంలో మరో న్యాయమూర్తిని పిలిపించి ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేసి అత్యవసరంగా విచారణ చేపట్టింది.

# కేంద్ర మాజీ మంత్రి సురేశ్ కన్నుమూత



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి, పుణె మాజీ ఎంపీ సురేశ్ కల్మాడి (81) మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పుణెలోని దీననాథ్ మంగేష్కర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉదయం 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.రెండు రంగాల్లో కీలక పాత్ర పోషించిన సురేశ్‌సురేశ్ కల్మాడి రాజకీయాలతో పాటు క్రీడా పరిపాలన రంగంలోనూ కీలక పాత్ర పోషించారు. పుణె నుంచి పలుమార్లు లోక్‌సభకు ఎన్నికైన ఆయన, కేంద్ర రైల్వే శాఖలో సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అంతేకాదు, భారతీయ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా సేవలందించారు. మధ్యాహ్నం పుణెలో అంతిమ సంస్కారాలుసురేశ్ కల్మాడి కుటుంబ వివరాల ప్రకారం, ఆయనకు భార్య, ఒక వివాహిత కుమారుడు, కోడలు, ఇద్దరు వివాహిత కుమార్తెలు, అల్లుళ్లు, మనవళ్లు ఉన్నారు. ఆయన భౌతికకాయం మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు పుణెలోని ఎరండవణే ప్రాంతం లోని కల్మాడి హౌస్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు నవి పేఠ్‌లోని వైకుంఠ శ్మశానవాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు.సైనిక సేవ నుంచి రాజకీయాల్లోకిసురేశ్ కల్మాడి 1944 మే 1న జన్మించారు. పుణెలోని సెయింట్ విన్సెంట్ హైస్కూల్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేసిన ఆయన, ఫెర్గూసన్ కాలేజీలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. 1960లో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరిన కల్మాడి, 1964 నుంచి 1972 వరకు భారత వైమానిక దళంలో పైలట్‌గా సేవలందించారు. 1965, 1971 భారత్‌ఉ పాకిస్థాన్ యుద్ధాల్లో ఆయన సక్రియంగా పాల్గొన్నారు.వైమానిక దళ సేవ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన సురేశ్ కల్మాడి, పుణె రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, పుణె ప్యాటర్న్?గా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహాన్ని అమలు చేశారు. పుణె నగరంలో కాంగ్రెస్ పార్టీ బలపడటంలో ఆయన పాత్ర కీలకమని పార్టీ నేతలు పేర్కొంటున్నారు.క్రీడా పరిపాలనలో కీలక పాత్రరాజకీయాలతో పాటు క్రీడా పరిపాలనలోనూ సురేష్ కల్మాడి పేరు ప్రముఖంగా వినిపించింది. భారతీయ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అంతర్జాతీయ స్థాయిలో భారత క్రీడలకు గుర్తింపు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. 2010లో ఢిల్లీలో జరిగిన కామన్‌వెల్త్ గేమ్స్ నిర్వహణలో ఆయన కీలక పాత్ర పోషించారు.ఎన్ని జరిగినా తగ్గని కల్మాడి ప్రభావం అయితే, అదే సమయంలో కామన్‌వెల్త్ గేమ్స్ నిర్వహణకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఆయన రాజకీయ జీవితంపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ కేసుల్లో అరెస్టు కావడం, విచారణలు ఎదుర్కోవడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ, పుణె రాజకీయాల్లో ఆయన ప్రభావం తగ్గలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పార్టీలకతీతంగా సంతాపం సురేశ్ కల్మాడి మరణంపై కాంగ్రెస్ నేతలతో పాటు ఇతర పార్టీల నాయకులు కూడా సంతాపం తెలిపారు. ప్రజాజీవితంలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు. పుణె నగర రాజకీయాలపై, క్రీడా పరిపాలనపై కల్మాడి వేసిన ముద్ర చిరకాలం గుర్తుండిపోతుందని నేతలు వ్యాఖ్యానించారు. సురేశ్ కల్మాడి మరణంతో కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా పుణె రాజకీయాలకు తీరని లోటు ఏర్పడిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆయన జీవితం రాజకీయాలు, సైనిక సేవ, క్రీడా పరిపాలన మూడు రంగాల్లోనూ ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయిందని చెప్పాలి

# ఫిబ్రవరి 1 / 2 కేంద్ర బడ్జెట్ 2026 తేదీపై సందిగ్ధత



**న్యూ ఢిల్లీ :**కొంగొత్త ఆశలతో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ బడ్జెట్‌పై మధ్యతరగతి ప్రజలు, రైతులు, యువత.. ఇలా ప్రతీ ఒక్కరూ కోటి ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో నిర్మలమ్మ ప్రవేశపెట్టే ఈ బడ్జెట్ గురించి ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఎందుకంత చర్చ..?ఏటా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. 2017 నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోంది. అయితే, ఈ సారి ఫిబ్రవరి 1వ తేదీన ఆదివారం పడింది. దీంతో ఆ రోజు సెలవు కావడంతో బడ్జెట్ ప్రవేశ పెడతారా..? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టొచ్చన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ అంశం ఆసక్తికరంగా మారింది. అయితే, దీనిపై కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.ఆదివారం కూడా పార్లమెంట్. అయితే, వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. 2016 తొలిసారి అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2025లో బడ్జెట్‌ను నిర్మలమ్మ శనివారం ప్రవేశపెట్టారు. గతంలో ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలు కూడా ఉన్నాయి. కరోనా సమయంలో (2020), అలాగే పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012, మే13వ తేదీన ఆదివారం నాడు సభ జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం నాడు కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు.ఫిబ్రవరి 1నే ఎందుకు..?పలు నివేదికల ప్రకారం.. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి రోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం భారత కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించుకునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదించాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తర్వాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించేవారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండటంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది..

# పాక్ ఐఎస్ఐ కుట్ర- పిల్లలను ఎరవేసి గూఢచర్యం



**పాకిస్థాన్:** పాకిస్థాన్ తన నీచ బుద్ధిని మరోసారి బయటపెట్టుకుంది. భారత్‌ను దెబ్బతీసేందుకు ఇప్పుడు ఏకంగా పసి పిల్లలను పావు లుగా వాడుకుంటోంది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో ఒక 15ఏళ్ల బాలుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతను గత ఏడాది కాలంగా పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఏజెంట్లతో టచ్‌లో ఉన్నట్లు గుర్తించారు. భారత సైనిక రహస్యాలను, దేశ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని వారికి చేరవేస్తున్నట్లు గుర్తించారు. ఢిల్లీ ఉగ్రదాడి నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు, గూఢచర్య నెట్‌వర్క్‌పై నిఘా పెట్టగా ఈ బాల నేరస్తుడి విషయం వెలుగులోకి వచ్చింది. జమ్మూలోని సాంబా జిల్లాకు చెందిన ఈ బాలుడి వ్యవహారం ఇప్పుడు భద్రతా దళాలను ఉలిక్కిపడేలా చేసింది.అసలేం జరిగింది?పఠాన్‌కోట్ ఎస్ఎస్పీ దల్జిందర్ సింగ్ ధిల్లాన్ తెలిపిన వివరాల ప్రకారం, బాలుడు జమ్మూలోని సాంబా జిల్లాకు చెందినవాడిగా గుర్తించారు. ఆ బాలుడు పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలతో, ఐఎస్ఐ అధికారులతో కాంటాక్ట్‌లో ఉన్నాడని తెలిసింది. వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. బాలుడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు అందులో నుంచి కీలక డిజిటల్ ఆధారాలు సేకరించారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే అతను దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలపడం భారత నిఘా సంస్థలను కలవరపాటుకు గురి చేస్తోంది. ఈ బాలుడు ఉగ్ర మాడ్యూల్‌కు అనుబంధంగా ఉన్న పాకిస్థాన్ గ్యాంగ్‌స్టర్లతోనూ నిరంతరం మాట్లాడినట్టు తేలింది. ఐఎస్ఐకి ఇలాంటి యువత అవసరమని, సులభంగా మోసపోయే వారినే వారు లక్ష్యంగా చేసుకుంటారని పోలీసులు స్పష్టం చేశారు.

# ఆస్పత్రిలో చేరిన సోనియాగాంధీ



**ఢిల్లీ , జనవరి 6 :** కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ (రాశీఅఋ +ఛఅస్త్రఋ) అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది.అనారోగ్యానికి కారణం కాలుష్యమేనా.ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు.వైద్యుల పర్యవేక్షణలో చికిత్స.వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే

# ఎస్ఐఆర్‌లో బీజేపీ అభివృద్ధి చేసిన అప్లికేషన్స్‌నే ఈసీ ఉపయోగిస్తోంది



**పశ్చిమ బంగాల్ :**పశ్చిమ బంగాల్‌లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ప్రక్రియపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. బంగాల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం బీజేపీ ఐటీ సెల్ అభివృద్ధి చేసిన మొబైల్ అప్లికేషన్స్‌ను ఈసీ వినియోగిస్తోందని సీఎం ఆరోపించారు. దక్షిణ 24 పరగణ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆమె ఓటరు జాబితా సవరణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని అన్నారు. అర్హత కలిగిన ఓటర్లను చనిపోయిన వారిగా పేర్కొంటూ ఓటరు జాబితా నుంచి వారి పేరును తొలగిస్తోందని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఆరోగ్యం క్షీణించిన వారిని బలవంతంగా విచారణకు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈసీ చర్యలు అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధమని మమత తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు ఈసీకి వ్యతిరేకంగా టీఎంసీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సర్ ప్రక్రియను చట్టవిరుద్ధ, ఏకపక్ష విధానాలతో ఈసీ చేపడుతోందని పిటిషన్‌లో పేర్కొంది.

# తొక్కిసలాట కేసు - టీవీకే అధినేత విజయ్‌కు సీబీఐ సమన్లు



**కరూర్ :** తమిళనాడులోని కరూర్ తొక్కిసలాట కేసులో తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, దళపతి విజయ్‌కు సీబీఐ సమన్లు జారీచేసింది. ఈ నెల 12న విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. దిల్లీలోని సీబీఐ కేంద్ర కార్యాలయంలో విజయ్ హాజరు కావాలని సీబీఐ నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో తొక్కిసలాటకు సంబంధించిన కారణాలపై విజయ్‌ను సీబీఐ ప్రశ్నించనుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు చేపట్టింది.గత ఏడాది సెప్టెంబర్ 27న విజయ్ నిర్వహించిన ర్యాలీలో భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 41 మంది మృతి చెందగా, 60 మందికి పైగా గాయపడ్డారు. కేవలం 10 వేల మంది సామర్థ్యం ఉన్న ప్రదేశానికి సుమారు 30 వేల మంది తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు రావాల్సిన విజయ్ రాత్రి 7 గంటలకు రావడంతో జనం సహనం కోల్పోయారు. అనంతరం పరిస్థితి అదుపుతప్పి తొక్కిసలాట జరిగింది. ఘటన తర్వాత విజయ్ మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. చెన్నై సమీపంలోని బాధితులను కలిసి, వారిని వెంటనే పరామర్శించలేక పోయినందుకు క్షమాపణలు చెప్పారు.

# నేపాల్ లో మత ఘర్షణలు భారత సరిహద్దు మూసివేత



**నేపాల్ :** భారత సరిహద్దు దేశమైన నేపాల్ లో మత ఘర్షణలు చెలరేగుతున్నాయి. దీంతో ఆ ఘర్షణ ప్రభావం ఇండియాపై పడకుండా భారత ప్రభుత్వం ఇరు దేశాల సరిహద్దును మూసివేసింది. భద్రతా కారణాల రీత్యా, ముందస్తుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నేపాల్ లోని పార్సా జిల్లా, బిర్గంజ్ పట్టణంలో నిరసనలు ఆందోళనకరంగా మారుతున్నాయి. ఇటీవల నేపాల్ లోని ధనుషా జిల్లా, కమలా మున్సిపాలిటీకి చెందిన హైదర్ అన్సారీ, అమానత్ అన్సారీ అనే ఇద్దరు ముస్లింలు సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ, రెచ్చగొట్టేలా వీడియో విడుదల చేశారు.ఈ వీడియో వైరల్ కావడంతో ఆ మతానికి చెందిన వారు ఆందోళన చేపట్టారు. దీంతో ధనుషా, పార్సా జిల్లాలో ఆందోళనలు పెరిగాయి. స్థానికులు ఆ ఇద్దరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో కొందరు కమలా ప్రాంతాంలోని ఒక మసీదును ధ్వంసం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ మొదలైంది. ఈ క్రమంలో కొందరు పోలీసు స్టేషనుపై కూడా దాడి చేసి, రాళ్లు విసిరారు. ఈ దాడుల్ని అణిచివేయడానికి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. నేపాల్ లోని హిందువులు ఈ ఘర్షణల్లో అధికంగా పాల్గొంటున్నారు. తమ దేవతల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన చేస్తున్నారు. ప్రస్తుతం పార్సా జిల్లాలోని బిర్గంజ్ ప్రాంతంలో ఆందోళనలు ఎక్కువగా జరుగుతున్నాయి.దీంతో అధికారులు అక్కడ కర్ఫ్యూ విధించారు. ఈ ప్రాంతం బిహార్ లోని రాక్సాల్ జిల్లాకు దగ్గరగా ఉంటుంది. చర్యలు తీసుకున్నారు. అత్యవసర సేవల్ని కూడా నిలిపివేశారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మరోవైపు ఘర్షణల నేపథ్యంలో అక్కడ ఉంటున్న భారతీయులు ఎక్కువగా తిరిగి ఇండియా వచ్చేస్తున్నారు.

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# మటన్, చికెన్ తిన్న తర్వాత వీటిని తీసుకుంటున్నారా? జాగ్రత్త!



చాలామంది ఎక్కువగా నాన్‌వెజ్ ను ఇష్టపడుతూ ఉంటారు. తరచూ మటన్, చికెన్ తింటూ ఉంటారు. చాలా మందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. రకరకాల వంటకాలను చేసి నాన్ వెజ్ ను ఇష్టంగా తినేవారు మాంసాహారం తిన్న తర్వాత కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

**మాంసాహారం తిన్నాక ఏ ఆహారాలను అసలు తీసుకోకూడదు?** మటన్, చికెన్ తిన్న తర్వాత ఎటువంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు ? తీసుకుంటే ఎటువంటి సమస్యలు వస్తాయి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ లేదా మటన్ తిన్న తర్వాత పొరపాటున కూడా తేనెను తీసుకోకూడదు. మటన్, చికెన్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. ఇదే సమయంలో తేనె కూడా ఉష్ణోగ్రతను మరింత పెంచుతుంది. దీని కారణంగా చర్మ సమస్యలు, రక్తపోటు పెంగడం వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల తేనెను అవాయిడ్ చేయండి.

**టీ తాగడం :** చాలామంది నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ తాగుతారు. మటన్ తిన్న వెంటనే టీ తాగడం ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. టీలో టానిన్స్ అనే పదార్థం మాంసాహారంలోని ప్రోటీన్ లతో కలిసి జీవక్రియను అడ్డుకుంటుంది. దీంతో అజీర్ణం, గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. కనుక నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ కి దూరంగా ఉండాలి.

**పాలు తాగడం :** చాలామంది నాన్ వెజ్ తిన్న తర్వాత తెలియక పాలు తాగుతారు. అయితే నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం మంచిది కాదు. ఈ రెండు భిన్న లక్షణాలు జీర్ణక్రియలో ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంటుంది. నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం వల్ల కొంతమంది గ్యాస్ట్రిక్ సమస్యలను ఎదుర్కొంటారు.

**నాన్ వెజ్ తిన్నాక ఆహారాల విషయంలో జాగ్రత్త :** అందుకే పొరపాటున కూడా నాన్వెజ్ తిన్న తర్వాత తీసుకునే ఆహార పదార్థాలు ఎంపిక విషయంలో నిర్లక్ష్యం వహించకూడదు ఒకవేళ నిర్లక్ష్యంగా ఏది పడితే అది తింటే ఏది పడితే అది తాగితే కచ్చితంగా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

# ఏ బ్లడ్ గ్రూప్ వారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువ?



బ్రెయిన్ స్ట్రోక్, దీనినే మెదడు పోటు అని కూడా అంటారు, ఇది మెదడుకు రక్తం సరఫరా చేసే నాళాలలో ఆటంకం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు , వైకల్యాలకు ఇది ఒక ప్రధాన కారణం. బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి అనేక కారణాలు ఉన్నాయి, అందులో అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం, ఊబకాయం వంటివి ముఖ్యమైనవి. అయితే, ఇటీవల జరిగిన పరిశోధనల్లో, ఒక వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ కూడా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుందని కనుగొన్నారు.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి?:** అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ జర్నల్ అయిన 'న్యూరాలజీ'లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, A బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి 60 సంవత్సరాల కంటే ముందే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తేలింది. ఈ అధ్యయనంలో, ప్రపంచవ్యాప్తంగా 17,000 మంది స్ట్రోక్ రోగులు , 6,00,000 మంది ఆరోగ్యకరమైన వ్యక్తుల డేటాను విశ్లేషించారు. ఈ విశ్లేషణలో, A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఇతరులతో పోలిస్తే 16% ఎక్కువ ప్రమాదం ఉందని కనుగొన్నారు. అదే సమయంలో, O' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి స్ట్రోక్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని గుర్తించారు.

**ఎందుకు "ఈ బ్లడ్ గ్రూప్‌కు ఎక్కువ ప్రమాదం?:** »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారిలో రక్తం గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. రక్తం గడ్డకట్టడం అనేది స్ట్రోక్‌కు దారితీసే ప్రధాన కారణాలలో ఒకటి. అయితే, దీనికి ఖచ్చితమైన కారణాలు ఇంకా పూర్తిగా అర్థం కాలేదు. మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంది. అయితే ఇతర అంశాలు కూడా పరిగణలోకి తీసుకుంటే 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ ప్రభావం కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారిలో బ్లడ్ గ్రూప్ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం కొంచెం ఎక్కు వగా ఉన్నప్పటికీ, ఇది ఒక చిన్న ప్రమాద కారకం మాత్రమే అని గుర్తుంచుకోవాలి. బ్లడ్ గ్రూప్ ఏమైనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం మానేయడం , క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

# అధిక బరువు తగ్గాలని చూస్తున్నారా..?
## అయితే ఈ పండ్లను మీ డైట్‌లో చేర్చుకోండి..!



అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. సరైన సమయానికి ఆహారం తినడం, వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం, సరైన డైట్‌ను పాటించడం వంటివి చేస్తుంటారు. అయితే బరువును తగ్గించడంలో మనం తినే ఆహారం ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో భాగంగా పలు రకాల పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది. ఇవి పోషకాలను అందించడమే కాదు మన శరీరానికి శక్తి వచ్చేలా చేస్తాయి. అలాగే అధిక బరువును తగ్గిస్తాయి. మీరు గనక బరువు తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉంటే కచ్చితంగా ఈ పండ్లను డైట్‌లో చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్ల వల్ల బరువును త్వరగా తగ్గించుకునేందుకు వీలుంటుందని అంటున్నారు.

**యాపిల్, బెర్రీలు..**

యాపిల్ పండ్లు ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి ఫేవరెట్ పండ్లుగా ఉన్నాయి. ఈ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువే. అందువల్ల యాపిల్ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బ్లూ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఒబెసిటీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ బీపీ, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తాయి.

**నారింజ, పుచ్చకాయలు..**

నారింజ పండ్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అధిక బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇది మెటబాలిజం పెరిగేందుకు దోహదం చేస్తుంది. తరచూ నారింజ పండ్లను తింటుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అధిక బరువు తగ్గుతారు. పుచ్చకాయలు, ఖర్బూజాల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. క్యాలరీలు కూడా వీటిల్లో తక్కువగానే ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

**దానిమ్మ, బొప్పాయి..**

దానిమ్మ పండ్లలో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి, జింక్ అధికంగా ఉంటాయి. ఇవి అధిక బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తాయి. దానిమ్మ పండ్లలో ఆంథో సయనిన్స్, టానిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి. దానిమ్మ పండ్లను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గేందుకు బొప్పాయి పండు కూడా మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దీంతో అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

# మీకు గుల్కండ్ గురించి తెలుసా..?దీన్ని రోజూ తింటే.. ఎన్నో లాభాలు..!

మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి.ఎ మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి. చాలా మందికి దీని గురించి తెలియదు. కానీ స్వీట్ పాన్ తినేవారికి మాత్రం తెలుస్తుంది. ఎందుకంటే స్వీట్ పాన్‌లో గుల్కండ్‌ను కూడా వేస్తారు. ఇది ఎంతో తియ్యగా, అద్భుతమైన రుచిని కలిగి ఉంటుంది. వాస్తవానికి మనకు గుల్కండ్ నేరుగా తినేందుకు కూడా లభిస్తుంది. కానీ దీని గురించి చాలా మందికి తెలియకపోవడం వల్ల దీన్ని ఎవరూ తినడం లేదు. ఇది చాలా అద్భుతమైన ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**వేడి తగ్గుతుంది..**

గులాబీ పువ్వుల రెక్కలతో గుల్కండ్‌ను తయారు చేస్తారు. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక దీన్ని వేసవిలో ఎక్కువగా తింటుంటారు. ఇక చాలా చోట్ల లస్సీ, ఫాలూదా వంటి పానీయాల తయారీలోనూ కొందరు గుల్కండ్‌ను వాడుతుంటారు. ఈ క్రమంలోనే గుల్కండ్‌ను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుల్కండ్‌ను కేవలం ఒక టీస్పూన్ మోతాదులోనే తినాల్సి ఉంటుంది. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక ఎండలో తిరిగి వచ్చిన వారు వేడి చేయకూడదు అనుకుంటే ఒక టీస్పూన్ గుల్కండ్‌ను తినాలి. వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు,వేడిని తగ్గించుకునేందుకు కూడా దీన్ని తినవచ్చు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

గుల్కండ్ లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. గుల్కండ్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాడుతుంది. మన జీర్ణ వ్యవస్థకు గుల్కండ్ ఎంతో మేలు చేస్తుంది. ఇది ప్రోబయోటిక్ ఆహారాల జాబితా కిందకు వస్తుంది. అందువల్ల దీన్ని తింటే జీర్ణక్రియ మెరుగు పడడంతోపాటు జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జీర్ణాశయం, పేగులు ఆరోగ్యంగా ఉంటాయి.

# దంతాలు పసుపు రంగులోకి మారాయా?
## ఇలా చేస్తే ముత్యాల్లా మెరిసిపోవడం పక్కా!



మన దంతాలు ప్రకృతి సమయంలో తెల్లగా ఉండేలా రూపొందబడ్డాయి. అయితే, క్రమంగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి, మరియు కొన్ని ఆరోగ్య సమస్యల వల్ల పసుపు లేదా బూడిద రంగు మరకలు ఏర్పడతాయి. ముఖ్యంగా, కాఫీ, టీ, పొగ త్రాగడం, మరియు ఖనిజలవణాల అధిక ప్రమాణం గల నీటిని సేవించడం వల్ల ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ముత్యాల్లా మెరిసే తెల్లటి దంతాలు.. క్రమేనా పసుపు రంగులోకి మారడం ఆందోళన కలిగిస్తుంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు ఇబ్బందికరంగా ఉంటుంది. అయితే, ఇంట్లోనే కొంత శ్రద్ధ వహించడం ద్వారా మన దంతాలను తిరిగి తెల్లబడేలా చేసుకోవచ్చు.

**1. బేకింగ్ సోడా -** నిమ్మరసం బేకింగ్ సోడా (Baking Soda ) ఒక సహజమైన శుభ్రపరిచే పదార్థం. ఇది దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. కొద్దిగా బేకింగ్ సోడాలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి పేస్ట్ తయారు చేసుకోండి. దాన్ని బ్రష్ సహాయంతో దంతాలకు అప్లై చేసి 1-2 నిమిషాల పాటు మర్దన చేయండి. ఆపై గోరువెచ్చని నీటితో కళ్లుక్కోండి. వారానికి 2 సార్లు మాత్రమే ఈ పద్ధతిని పాటించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల ఎమల్షన్ నష్టం చెందే ప్రమాదం ఉంది.

**2. కొబ్బరి నూనెతో కూలింగ్ (Oil Pulling) :** కొబ్బరి నూనె దంతాలను శుభ్రపరచడంతో పాటు బ్యాక్టీరియాను తొలగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను నోటిలో తీసుకుని 10-15 నిమిషాల పాటు తిప్పాలి. ఆ తర్వాత ఉమ్మి వేసి, గోరువెచ్చని నీటితో నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇది ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**3. ఆపిల్ సిడర్ వెనిగర్ :** ఆపిల్ సిడర్ వెనిగర్ (Apple Cider Vinegar) లో సహజమైన యాసిడ్‌లు ఉండటంతో, ఇది దంతాలపై ఉన్న మరకలను క్రమంగా తొలగించడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ కలిపి, దాంతో గార్గిల్ చేయాలి. వారానికి 2-3 సార్లు మాత్రమే ఉపయోగించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల పల్లాలను ప్రభావితం చేయవచ్చు. ఆహారం తిన్న వెంటనే, ముఖ్యంగా టీ లేదా కాఫీ తీసుకున్న తర్వాత గోరువెచ్చని నీటితో పుక్కిలించడం వల్ల మరకలు ఏర్పడే అవకాశం తగ్గుతుంది

**4. స్ట్రాబెర్రీ - బేకింగ్ సోడా మిశ్రమం :** స్ట్రాబెర్రీలోని మాలిక్ యాసిడ్ (Malic Acid) దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. రెండు స్ట్రాబెర్రీలను మెత్తగా మెదపి, అందులో అర టీస్పూన్ బేకింగ్ సోడా కలిపి పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని బ్రష్‌తో దంతాలకు అప్లై చేసి, 2-3 నిమిషాలు మర్దన చేయాలి. వారానికి ఒకసారి మాత్రమే ఈ విధానాన్ని ఉపయోగించాలి.

**5. తేనె - కర్పూరం :** తేనెకు సహజమైన యాంటీబాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇది దంతాలను ఆరోగ్యంగా ఉండేలా చేయడంలో సహాయపడుతుంది. తేనెలో చిటికెడు కర్పూరం కలిపి దంతాలకు అప్లై చేసి 2 నిమిషాల తర్వాత కడుక్కోవాలి. ఇది దంతాలపై ఏర్పడే బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడుతుంది.అంతే కాకుండా ఉదయం లేవగానే మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేయాలి. ఫ్లోరైడ్ ఉన్న మంచి టూత్‌పేస్ట్ ఉపయోగించాలి. బ్రష్ చేయడం తర్వాత మౌత్ వాష్ ఉపయోగించడం మరింత మంచిది. దంతాలపై పసుపు మరకలు తొలగించడానికి ఇంట్లోనే కొన్ని సులభమైన, సహజమైన మార్గాలు అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. అయితే, దీర్ఘకాలిక మరకలు, లేదా తీవ్రమైన సమస్యలు ఉంటే, నిపుణులైన డెంటిస్ట్‌ను సంప్రదించడం మంచిది.

# వెల్లుల్లి పొట్టును పడేయకండి.. దాంతో కలిగే లాభాలు తెలిస్తే ఇకపై పడేయరు..!



వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు.వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు. కానీ వెల్లుల్లి మనకు అందించే ఆరోగ్య ప్రయోజనాలు బోలెడు. వెల్లుల్లిని రోజూ పచ్చిగా తింటే మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. వెల్లుల్లిని తినడం వల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా ఎన్నో లాభాలు ఉంటాయి. అయితే కేవలం వెల్లుల్లి మాత్రమే కాదు, దాని పొట్టు కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీంతో పలు అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. వెల్లుల్లి పొట్టు మనకు ఏవిధంగా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**చర్మ సంరక్షణకు..**

చర్మ సమస్యలతో బాధపడుతున్న వారికి వెల్లుల్లి పొట్టు చక్కని ఔషధంలా పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టును నీళ్లతో కలిపి పేస్ట్‌లా చేసి దాన్ని రాస్తుంటే చర్మంపై ఉండే వాపులు, దురదలు తగ్గుతాయి. అలాగే గాయాలు, పుండ్లు కూడా త్వరగా మానుతాయి. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మ సమస్యలు తగ్గేలా చేస్తాయి. వెల్లుల్లి పొట్టును నేరుగా తినాల్సిన పనిలేదు .ఈ పొట్టును మీరు వండే సూప్‌లు లేదా కూరల్లో వేస్తే చాలు, వాటి ల్లో ఉండే సారం కూరల్లోకి దిగుతుంది. సూప్‌ల తయారీలో కూడా వెల్లుల్లి పొట్టును వేయవచ్చు. దీని వల్ల ఆ పొట్టులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సూప్‌లో కలుస్తాయి. దీంతో వెల్లుల్లి పొట్టులో ఉండే పోషకాలు మన శరీరానికి అందుతాయి.

**హార్ట్ ఎటాక్ రాదు..**

వెల్లుల్లి పొట్టును నీటిలో వేసి మరిగించి దాంతో డికాషన్ తయారు చేయవచ్చు. ఈ డికాషన్‌ను రాత్రి నిద్రకు ముందు తాగాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వెల్లుల్లి పొట్టులో విటమిన్లు ఎ, సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే ఈ పొట్టులో ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే సమ్మేళనాలు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలలో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్‌ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రాత్రి పూట చాలా మందికి నిద్రలో ఉండగా కాలి పిక్కలు, కండరాలు పట్టుకుపోతుంటాయి. ఈ సమస్య నుంచి బయట పడేందుకు వెల్లుల్లి పొట్టు ఎంతగానో పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టు వేసి మరిగించిన నీళ్లను రాత్రి నిద్రకు ముందు తాగుతుండాలి. దీంతో ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు.

**ఇమ్యూనిటీ పవర్‌కు..**

గుండె ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి పొట్టు ఎంతో మేలు చేస్తుంది. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి బీపీని క్రమబద్ధీకరిస్తాయి. దీంతో రక్త సరఫరా నియంత్రణలో ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా రక్షించుకోవచ్చు. వెల్లుల్లి పొట్టులో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరం రోగాలు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లి పొట్టును నేరుగా తినలేని వారు దాన్ని పొడిగా చేసి అన్నంలో మొదటి ముద్దలోనూ కలిపి తినవచ్చు. ఇలా వెల్లుల్లి పొట్టును తీసుకుంటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ధనియాల నీటితో బరువుకు చెక్...
## ఆరోగ్య అద్భుతాలు ఎన్నో!

మన ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో దినుసులు మన ఇంట్లోనే ఉంటాయి. అయితే వాటిని ఎలా ఉపయోగించాలి? అనేది ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉంటే మన ఇంట్లో ఉండే దినుసులతోనే మన ఆరోగ్యాన్ని మనం పొందవచ్చు. వంటింట్లో ఉండే అనేక దినుసులు జీలకర్ర, ధనియాలు, మెంతులు ఇలా ప్రతి ఒక్కటి మనకు విశేషమైన ఆరోగ్యాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

**ధనియాల నీటితో ఆరోగ్యం :** ప్రస్తుతం మనం ఈరోజు ధనియాలు మనకు ఆరోగ్యానికి ఏ విధంగా దోహదం చేస్తాయి? ధనియాల నీళ్లతో మనం ఏ విధంగా ఆరోగ్యంగా ఉండవచ్చు ? అనేది తెలుసుకుందాం. రాత్రంతా ధనియాల గింజలను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగితే బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ధనియాల నీటిలో విటమిన్ ఏ, విటమిన్ ఈ, విటమిన్ సి విటమిన్ కే పుష్కలంగా ఉంటాయి.

**ఆరోగ్య సమస్యలతో పాటు చర్మ సమస్యలకు పరిష్కారం :** ధనియాల నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలతో పాటు చర్మసమస్యలు కూడా తగ్గుతాయి. చర్మం ఆరోగ్యంగా కాంతివంతంగా మారుతుంది మన రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. వైరల్ ఇన్ఫెక్షన్ల బారి నుండి ధనియాల నీరు మనలను కాపాడుతుంది. ధనియాల నీరు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇది మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో ధనియాల నీటిని తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తప్పక వస్తాయి.



**ధనియాల నీటితో డయాబెటిస్ కి చెక్ :** శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను ధనియాల నీరు తగ్గిస్తుంది. ముఖ్యంగా ధనియాల నీరు మన మెటబాలిజంను మెరుగుపరుస్తుంది. ఊబకాయంతో బాధపడే వారిలో బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. డయాబెటిస్ తో బాధపడేవారు ప్రతి రోజూ ధనియాల నీరు తాగితే డయాబెటిస్ నుంచి రక్షణ కలుగుతుంది. ధనియాల నీటితో జుట్టు బలోపేతం అవుతుంది. చర్మ ఆరోగ్యాన్ని ధనియాల నీరు మెరుగు పరుస్తుంది.

**హైబీపీకి, థైరాయిడ్ కి బెస్ట్ :** నరాలలో పేరుకుపోయిన కొవ్వు అడ్డంకులను తొలగించడంతో పాటు, అధిక రక్తపోటు సమస్యను తగ్గించడానికి ధనియాల నీరు ఉపయోగపడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ధనియాల నీటిని ప్రతిరోజు ఉదయం క్రమం తప్పకుండా తీసుకుంటే థైరాయిడ్ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుంది. ఎవరైతే క్రమం తప్పకుండా దీనిని చేస్తారో తప్పక ఫలితం ఉంటుంది.

TGTEL/25/A3750 ... నిజమే ...
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# టెస్టుల్లో కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు గిల్ ːమాస్టర్ ప్లాన్ː ఫైట్ డిమాండ్‌కు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్!



సొంతగడ్డపై దక్షణాఫ్రికా చేతిలో ఎదురైన ఘోర పరాభవం తర్వాత భారత టెస్టు ఫైట్ శుభ్‌మన్ గిల్ అప్రమత్తమయ్యాడు. టెస్టు క్రికెట్‌లో భారత జట్టు మళ్లీ విజయాల బాట పట్టి, మళ్లీ వరల్డ్ టెస్టు ఛాంపియన్?షిప్? ఫైనల్?లో రేసులోకి వచ్చేందుకు ఒక కీలక ప్రతిపాదనను తెరపైకి తెచ్చాడు. ఇకపై ప్రతీ టెస్టు సిరీస్‌కు ముందు కనీసం 15 రోజుల పాటు ప్రాక్టీస్ క్యాంప్?లు నిర్వహించాలని సూచించాడు. జట్టు సన్నద్ధత లోపమే ఓటములకు కారణమని గుర్తించిన గిల్, ఈ మేరకు బీసీసీఐకి సూచించాడు. గిల్ ప్రతిపాదనకు బోర్డు కూడా సానుకూలంగా స్పందించింది. టెస్టు క్రికెట్ ప్లానింగ్‌లో ఫైట్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.ఏడాదిలో రెండు ఎదురు దెబ్బలుఇటీవల కాలంలో భారత జట్టు టెస్టుల్లో గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. నవంబర్ 2025లో సొంతగడ్డపై జరిగిన సిరీస్‌లో దక్షణాఫ్రికా చేతిలో భారత్ చిత్తుగా ఓడింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను సఫారీలు 2- 0తో క్లీన్ స్వీప్ చేశారు. అంతకుముందు 2024 చివర్లో న్యూజిలాండ్ చేతిలోనూ భారత్ 3- 0తో వైట్‌వాష్ అయ్యింది. ఇలా ఏడాది వ్యవధిలోనే సొంతగడ్డపై రెండు సార్లు వైట్‌వాష్ అవ్వడం భారత క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఈ ఓటములే గిల్‌ను ఆలోచనలో పడేశాయి.గిల్ డిమాండ్ ఏంటిగిల్ తన విజన్‌ను స్పష్టంగా సెలెక్టర్లకు, బోర్డుకు వివరించాడు. cటెస్టు సిరీస్ ఆడాలంటే దానికి తగ్గ ప్రాక్టీస్ చాలా అవసరం. ఐదు రోజుల పాటు సాగే టెస్టు ఫార్మాట్ కోసం ఆటగాళ్లు శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉండాలి. అందుకే రెడ్ బాల్ క్రికెట్ కోసం ప్రతీ సిరీస్‌కు ముందు 15 రోజుల క్యాంప్ కచ్చితంగా ఉండాలి. ఈ సమయంలో ఆటగాళ్లు తమ లోపాలను సరిదిద్దుకునే అవకాశం ఉంటుందిc అని గిల్ తన ఆలోచనను బోర్డుకు సూచించాడుసమయం లేకపోవడమే సమస్యకొంతకాలంగా ఎదురవుతున్న ఓటములకు ప్రధాన కారణం సిరీస్‌ల షెడ్యూలే అని గిల్ అభిప్రాయపడ్డాడు. దక్షణాఫ్రికా సిరీస్‌కు ముందు భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించింది. అక్కడ వైట్ బాల్ క్రికెట్ (వన్డేలు, టి20లు) ఆడి నేరుగా భారత్ వచ్చింది. ఆసీస్ పర్యటన ముగిసిన తర్వాత, కేవలం నాలుగు రోజుల్లోనే సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు బరిలోకి దిగింది. ఇంత తక్కువ సమయంలో ఒక ఫార్మాట్ నుంచి మరో ఫార్మాట్‌కు మారడం ఆటగాళ్లకు కష్టంగా మారింది. అందుకే ఇకపై షెడ్యూల్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని గిల్ కోరుతున్నాడు.ఫైట్‌కు పగ్గాలుసీనియర్ల రిటైర్మెంట్ తర్వాత జట్టు పరివర్తన దశలో ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి దిగ్గజాలు రిటైర్ అయ్యాక గిల్ పగ్గాలు చేపట్టాడు. ఇప్పుడు జట్టుకు గిల్ నాయకత్వం వహిస్తున్నాడు. అందుకే బీసీసీఐ కూడా అతనికి మద్దతుగా నిలుస్తోంది. ఫైట్ అడిగినట్లుగా 15 రోజుల క్యాంప్‌లు ఏర్పాటు చేయడానికి బోర్డు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. cగిల్ ఇప్పుడు చాలా పరిణతితో ఆలోచిస్తున్నాడు. తన విజన్‌ను స్పష్టంగా చెబుతున్నాడు. ఇది భారత క్రికెట్‌కు మంచిదిc అని బీసీసీఐ అధికారి ఒకరు చెప్పారు.గంభీర్ మద్దతుగతేడాది దక్షణాఫ్రికా సిరీస్ అనంతరం టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం ఇదే విషయాన్ని ప్రస్తావించాడు. సన్నద్ధత లేకపోవడమే ఓటమికి కారణమని, షెడ్యూలింగ్ కూడా ఫలితాలపై ప్రభావం చూపుతుందని గంభీర్ అభిప్రాయపడ్డాడు. తాజాగా గిల్? కూడా ఇదే అంశాన్ని లేవనెత్తాడు. దీనికి గంభీర్ మద్దతుగా ఉన్నట్లు తెలిసింది. ?గిల్ ట్రాక్ రికార్డ్ఫైట్‌గా గిల్ ప్రదర్శన ఓ మాదిరిగానే ఉంది. ఫైట్?గా అరంగేట్ర సిరీస్? ఇంగ్లాండ్ పర్యటనలో గిల్ అద్భుతంగా రాణించాడు. సిరీస్‌ను టీమ్‌ఇండియా 2- 2తో డ్రాగా ముగించింది. ఈ సిరీస్?లో బ్యాట్‌తోనూ రాణించిన గిల్ 754 పరుగులు చేసి టాప్ స్కోరర్?గా నిలిచాడు. ఆ తర్వాత సొంతగడ్డపై అక్టోబర్‌లో వెస్టిండీస్‌పై 2- 0తో ఘన విజయం సాధించాడు. కానీ సొంతగడ్డపై దక్షణాఫ్రికా చేతిలో ఘోర ఓటమి మాత్రం అతన్ని తీవ్రంగా కలవరపెట్టింది.

# సిడ్నీలో కాటేరమ్మ కొడుకు బీభత్సం



ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ తన కెరీర్లోనే అత్యుత్తమ ఫామ్‌ను కొనసాగిస్తూ యాషెస్ 2025-26 సిరీస్‌లో మరో అద్భుత ఘనత సాధించాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (రాజ+) వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో ఇంగ్లండ్ బౌలర్లను చీల్చిచెండాడుతూ ఈ సిరీస్‌లో తన మూడో సెంచరీని నమోదు చేశాడు. ఇంగ్లండ్ సొంత అస్త్రమైన 'బాజ్‌బాల్ల (దూకుడుగా ఆడటం) తరహాలోనే బ్యాటింగ్ చేసి ఆస్ట్రేలియాను పటిష్ట స్థితిలో నిలిపాడు.ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగుతోంది. ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకున్న కంగారూ జట్టు, చివరి టెస్టులోనూ ఇంగ్లండ్‌కు చుక్కలు చూపిస్తోంది. ముఖ్యంగా ట్రావిస్ హెడ్ ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియాకు తిరుగులేని శక్తిగా మారాడు.ముచ్చటగా మూడో సెంచరీ.సిడ్నీ టెస్టులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్, జో రూట్ (160) అద్భుత సెంచరీతో 384 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్ ట్రావిస్ హెడ్ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 105 బంతుల్లోనే 17 ఫోర్లు సాయంతో తన సెంచరీని పూర్తి చేశాడు. ఈ సిరీస్‌లో హెడ్‌కు ఇది మూడో శతకం. అంతకుముందు పెర్త్‌లో (69 బంతుల్లో), అడిలైడ్‌లో కూడా సెంచరీలు బాది ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లాడు.బాజ్‌బాల్ స్టైల్‌లో విధ్వంసం..సాధారణంగా టెస్ట్ క్రికెట్‌లో దూకుడుగా ఆడటాన్ని ఇంగ్లండ్ జట్టు 'బాజ్‌బాల్ల అని పిలుచుకుంటుంది. కానీ ఈ సిరీస్‌లో హెడ్ అంతకంటే వేగంగా ఆడుతూ వారిని ఆశ్చర్యపరిచాడు. 91 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు ఆట ప్రారంభించిన హెడ్, కేవలం 18 బంతుల్లోనే తన సెంచరీని అందుకున్నాడు. అతని స్ట్రైక్ రేట్ దాదాపు 100కు చేరువలో ఉండటం గమనార్హం.అరుదైన రికార్డుల వేట: ఈ సెంచరీతో ట్రావిస్ హెడ్ పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు:ఒకే యాషెస్ సిరీస్‌లో 3 సెంచరీలు: ఒకే సిరీస్‌లో మూడు శతకాలు బాదిన దిగ్గజాలు మాథ్యూ హేడెన్, మైఖేల్ వాన్, అలిస్టర్ కుక్ సరసన హెడ్ చేరాడు.500o పరుగులు: ఈ సిరీస్‌లో 500 పరుగుల మార్కును దాటిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు. అతని బ్యాటింగ్ సగటు 73 కంటే ఎక్కువగా ఉండటం విశేషం.ఓపెనర్‌గా ప్లస్: ఉస్మాన్ ఖవాజా గైర్హాజరీలో ఓపెనర్‌గా ప్రమోషన్ పొందిన హెడ్, ఆ నిర్ణయం సరైనదేనని తన బ్యాటింగ్‌తో నిరూపించాడు.ఇంగ్లండ్ బౌలర్ల నిస్సహాయత..ఇంగ్లండ్ ఫైట్ బెన్ స్టోక్స్ ఎన్ని ప్రయోగాలు చేసినా హెడ్‌ను అడ్డుకోవడం సాధ్యపడలేదు. మార్క్ వుడ్ వేగం, జో రూట్ స్పిన్ ఇలా దేనినీ లెక్కచేయకుండా మైదానం నలుమూలల బౌండరీలు బాదాడు. జో రూట్ మాట్లాడుతూ, "హెడ్ తన అద్భుతమైన హ్యాండ్-ఐ కోఆర్డినేషన్‌తో బౌలర్లపై ఒత్తిడి పెంచుతున్నాడు" అని ప్రశంసించాడుట్రావిస్ హెడ్ అందించిన ఈ భారీ సెంచరీతో ఆస్ట్రేలియా ఐదో టెస్టులో భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఒకవేళ ఆసీస్ ఈ మ్యాచ్ కూడా గెలిస్తే, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ౠజ) పాయింట్ల పట్టికలో తమ అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంటుంది. వచ్చే ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడే హెడ్, ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే ప్రత్యర్థి జట్లకు కష్టాలు తప్పవు.

# వైభవ్ ధనాధన్.. సఫారీలపై యువ భారత్ గెలుపు



బెనోని(దక్షణాఫ్రికా): దక్షణాఫ్రికా అండర్-19తో మూడు వన్డేల సిరీస్‌ను యువ భారత్ మరో మ్యాచ్ ఉండగానే కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన రెండో వన్డేలో భారత అండర్-19 జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది. వాతావరణం సరిగా లేకపోవడంతో 27 ఓవర్లలో నిర్దేశించిన 174 పరుగుల లక్ష్యాన్ని యువ భారత్ 23.3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. ఫైట్ వైభవ్ సూర్యవంశీ(24 బంతుల్లో 68, ఫోర్, 10 సిక్సులు) ధనాధన్ అర్ధసెంచరీతో దుమ్మురేపాడు.ఛేదనలో 95 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన దశలో సూర్యవంశీ తనదైన సఫారీలపై పిడుగులా విరుచుకుపడ్డాడు. దొరికిన బౌలర్‌ను దొరికినట్లు బాదుతూ తన ఇన్నింగ్స్‌లో 10 భారీ సిక్సులు నమోదుచేశాడు. సూర్యవంశీకి తోడు అభిజ్ఞాన్ కుందు(48 నాటౌట్) రాణించడంతో యువ భారత్ విజయం సులువైంది. అంతకముందు 49.3 ఓవర్లలో దక్షణాఫ్రికా అండర్-19 టీమ్ 49.3 ఓవర్లలో 245 పరుగులకు ఆలౌటైంది. రావెల్స్(114) సెంచరీతో ఆకట్టుకున్నాడు. కిషన్‌సింగ్(4/46) నాలుగు వికెట్లతో రాణించాడు.

# పాలసీ ప్రీమియం కట్టలేకపోతున్నారా అయితే మీ తరఫున చెల్లిస్తుంది! ఈ సింపుల్ ప్రాసెస్‌తో..




చాలా మంది పాలసీ కడుతూ ఉంటారు. అందులో సాధారణ ప్రజల నుంచి పెద్ద ఉద్యోగం చేసేవారి వరకు ఎంతో మంది ఉంటారు. ముఖ్యంగా ప్రైవేటు ఉద్యోగం చేసేవారు అయితే చాలా మంది ౡ×జ పాలసీ కడుతూ ఉంటారు. కాగా సాలరీలో పీఎఫ్ కట్ అవుతూ పాలసీ కడుతున్నవారికి ఓ అదిరిపోయే గుడ్‌న్యూస్. అదేంటంటే.. మీరు ౡ×జ పాలసీదారు అయితే కొన్ని సమయాల్లో ప్రీమియం చెల్లింపులకు నిధులు ఏర్పాటు చేసుకోవడం కష్టంగా ఉంటే, ఉపశమనం కలిగించే నిబంధన ఉంది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ అర్హత కలిగిన సభ్యులు తమ ఈపీఎఫ్ ఖాతాల నుండి నేరుగా ౡ×జ ప్రీమియంలను చెల్లించడానికి అనుమతిస్తుంది, తాత్కాలిక ఆర్థిక పరిమితుల కారణంగా పాలసీ కొనసాగింపులో అడ్డంకులు రాకుండా చేస్తుంది.ఈపీఎఫ్ పథకం పేరా 68 కింద సభ్యులు తమ ఈపీఎఫ్ ఖాతా నుండి ౡ×జ పాలసీ ప్రీమియంలను చెల్లించడానికి అనుమతిస్తుంది. పాలసీని కొనుగోలు చేసేటప్పుడు, భవిష్యత్తు ప్రీమియంలను చెల్లించడానికి ఈ సౌకర్యాన్ని ఉపయోగించవచ్చు, నగదు కొరత కాలంలో పాలసీదారులకు సెక్యూర్ ఫీచర్‌ను అందిస్తుంది.ఈ సౌకర్యాన్ని ఉపయోగించడానికి ఎవరు అర్హులు?మీరు యాక్టివ్ ఈపీఎఫ్ ఖాతా కలిగిన సభ్యుడిగా ఉండాలి.మీ ఈపీఎఫ్ ఖాతాలో కనీసం రెండు నెలల జీతానికి సమానమైన కనీస బ్యాలెన్స్ ఉండాలి. పాలసీ మీ స్వంత పేరు మీద ఉండాలి (జీవిత భాగస్వామి లేదా పిల్లల పేరు మీద కాదు)పాలసీని మాత్రమే జారీ చేయాలి, ఏ ప్రైవేట్ బీమా కంపెనీ ద్వారా కాదునుండి ఎంత విత్‌డ్రా చేసుకోవచ్చు?
మీరు ప్రీమియం చెల్లించడానికి అవసరమైన మొత్తాన్ని మాత్రమే విత్‌డ్రా చేసుకోవచ్చు. విత్‌డ్రా చేయబడిన మొత్తం మీ ఈపీఎఫ్ బ్యాలెన్స్ నుండి తీసివేయబడుతుంది, అంటే అది మీ పదవీ విరమణ పొదుపుపై ??ప్రభావం చూపుతుంది.ఈ సౌకర్యాన్ని ప్రతి సంవత్సరం ఒకసారి ప్రీమియం చెల్లింపు కోసం ఉపయోగించవచ్చు, కానీ సభ్యులు చెల్లించాల్సిన ప్రీమియం మొత్తం కంటే ఎక్కువ విత్‌డ్రా చేసుకోవడానికి అనుమతి లేదు.ఈపీఎఫ్ నుండి ప్రీమియం చెల్లింపు ప్రక్రియ
ప్రక్రియను ప్రారంభించడానికి ఫారం-14ను సమర్పించాలి
వెబ్‌సైట్‌కి వెళ్లి మీ ఖాతాలో, పాస్‌వర్డ్‌ని ఉపయోగించి లాగిన్ అవ్వండి.
విభాగానికి వెళ్లి పాలసీని ఎంచుకోండి. పాలసీ నంబర్, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయండి.ధృవీకరణ కోసం సమాచారాన్ని సమర్పించండిపాలసీ విజయవంతంగా లింక్ చేయబడిన తర్వాత, గడువు తేదీన ప్రీమియం మొత్తం మీ ఖాతా నుండి స్వయంచాలకంగా తీసివేయబడుతుంది.ప్రీమియం చెల్లింపుల కోసం ఈపీఎఫ్ ఉపయోగించడం వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలు
ప్రీమియం గడువు తేదీలు తప్పిపోయే ప్రమాదం లేదు
మీ పాలసీ యాక్టివ్‌గా ఉంది, లాప్స్ అవ్వదు.
ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో రుణాలు తీసుకోవలసిన అవసరం లేదు
కార్యాలయ సందర్శనలు అవసరం లేకుండా పూర్తిగా ఆన్‌లైన్ ప్రక్రియ.

# ఆస్తి అమ్మకంలో సెక్షన్ 54,54 ఉపయోగం ఏంటో తెలుసా??




గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధర గణనీయంగా పెరిగింది. అందులో పెట్టుబడి పెట్టడం చాలా ఆకర్షణీయంగా మారింది. బంగారం వంటి ఆస్తిని అమ్మినప్పుడు మూలధన లాభాల పన్ను వర్తిస్తుంది. 20 శాతం వరకు పన్ను ఉంటుంది. దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను 12.5 శాతం. స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను 20 శాతం. ఇంత పెద్ద మొత్తంలో పన్ను చెల్లించకుండా ఉండటానికి, ఆదాయపు పన్ను చట్టంలో ఒక అవకాశం ఉంది. అది సెక్షన్ 54ఖీ.సెక్షన్ 54ఖీ అంటే ఏమిటి?ఈ విభాగం ప్రజలు ఇల్లు కొనమని ప్రోత్సహిస్తుంది. మీరు ఒక ఆస్తిని అమ్మి, దాని నుండి వచ్చే డబ్బును ఇల్లు కొనడానికి లేదా నిర్మించడానికి ఉపయోగిస్తే ఆ డబ్బుకు పన్ను మినహాయింపు ఉంటుంది. అంటే ఆస్తిని అమ్మడం ద్వారా మీరు పొందే లాభంపై మూలధన లాభాల పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. సెక్షన్ 54ఖీ బంగారం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు మొదలైన ఆస్తులకు వర్తిస్తుంది. వాణిజ్య ఆస్తి అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం కూడా ఈ మినహాయింపును పొందుతుంది.సెక్షన్ 54ఖీ లాగానే, సెక్షన్ 54 కూడా ఉంది. మీరు ఒక ఇంటిని అమ్మి, ఆ డబ్బును ఉపయోగించి మరొక ఇల్లు కొనడానికి లేదా నిర్మించడానికి ఉపయోగిస్తే సెక్షన్ 54 మీకు సహాయం చేస్తుంది. అయితే మీరు ఇంటిని కొనుగోలు చేసి కనీసం రెండు సంవత్సరాలు అయిన తర్వాత మాత్రమే దానిని విక్రయించి రెండు సంవత్సరాలలోపు మరొక ఇల్లు కొనడానికి దాన్ని ఉపయోగించాలి. లేదా మీరు మూడు సంవత్సరాలలోపు కొత్త ఇల్లు నిర్మించుకోవాలి. అప్పుడు మీరు మునుపటి ఇంటి అమ్మకం ద్వారా వచ్చిన లాభంపై మూలధన లాభాల పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం మీ ఇంటిని స్వాధీనం చేసుకుని మీకు పరిహారం ఇస్తే దానికి కూడా పన్ను ప్రయోజనం ఉంటుంది. ఆ డబ్బును మరొక ఇల్లు కొనడానికి లేదా నిర్మించడానికి ఉపయోగించాలి.

# ఇకపై రూపాయిల్లోనే భారత్-ఇజ్రాయెల్ ద్వైపాక్షిక వాణిజ్యం : ఎస్‌బీఐ




భారత్?-ఇజ్రాయెల్ వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్న వేళ, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై చర్చలు వేగవంతం అయ్యాయి. ఈ తరుణంలో ఇజ్రాయెల్ ఉన్న ఏకైక భారతీయ బ్యాంక్ అయిన స్టేట్? బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని భారత రూపాయిల్లో నిర్వహించేందుకు సిద్ధమవుతోం ది.ప్రపంచ వ్యాప్తంగా భారత రూపాయి పట్ల ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఎగుమతులు, దిగుమతుల చెల్లింపులను రూపాయిల్లోనే జరిపేందుకు ఆర్?బీఐ అనుమతి ఇచ్చింది. ఇందుకోసం ఎంపిక చేసిన భాగస్వామ్య దేశాల్లో ఇజ్రాయెల్ కూడా ఒకటి కావడం గమనార్హం. ఈ విధానం గురించి ఎస్‌బీఐ ఇజ్రాయెల్ సీఈఓ వి.మణివన్నన్ మాట్లాడుతూ, cఇజ్రాయెల్ కంపెనీలు భారత్‌తో జరిగే ఎగుమతి-దిగుమతులకు రూపాయిల్లో చెల్లింపులు జరపవచ్చు. ఇందుకోసం ːస్పెషల్? రూపీ వోస్ట్రో అకౌంట్? వాడుకోవచ్చు. దీనికి అవసరమైన అన్ని అనుమతులు మా టెల్ అవీవ్ బ్రాంచ్‌కు లభించాయి. దీని వల్ల కార్పొరేట్ క్లయింట్ల ఎగుమతులు, దిగుమతులు భారతీయ రూపాయిల్లోనే సెటిల్ చేయడానికి వీలు కలుగుతుంది. సింపుల్?గా చెప్పాలంటే, ఇజ్రాయెల్ సంస్థలు తమ ఎగుమతులు, దిగుమతులకు భారతీయ రూపాయిల్లోనే చెల్లింపులు చేస్తాయి, స్వీకరిస్తాయిc అని తెలిపారు.రూపాయి వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి ఎస్‌బీఐ ఇప్పటికే ఇండియా-ఇజ్రాయెల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంలో పలు సమావేశాలు, వెబినార్లను నిర్వహించింది. అంతేకాదు ఇజ్రాయెల్?లోని ప్రధాన రక్షణ రంగ సంస్థలను కూడా ఈ చర్చల్లో భాగస్వాములను చేసింది. వాస్తవానికి 2007 నుంచి ఎస్?బీఐ ఇజ్రాయెల్‌లో సేవలు అందిస్తోంది. కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలోనూ, ప్రస్తుతమున్న యుద్ధ పరిస్థితుల్లోనూ తన కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఎస్?బీఐ 29 దేశాల్లో 241 కార్యాలయాల ద్వారా సేవలు అందిస్తోంది.భారత కార్మికులకు ఊరటఇజ్రాయెల్?కు ఇటీవలే సుమారు 40వేల మంది భారతీయ కార్మికులు వెళ్లారు. వీరు ప్రధానంగా వ్యవసాయ, నిర్మాణ రంగాల్లో పనికి చేరారు. వీరి కోసం ఎస్‌బీఐ తన టెల్ అవీవ్ బ్రాంచ్ ద్వారా భారత్‌లో ఎన్ఆర్ఐ ఖాతాలను తెరవడానికి వీలు కల్పిస్తుంది. అలాగే సులభంగా తాము సంపాదించిన డబ్బును ఇండియాకు పంపడానికి వీలవుతుంది. ఇందుకోసం ఎస్‌బీఐ- ఫిన్‌టెక్ సంస్థలతో, స్థానిక బ్యాంకులతో కలిసి పనిచేస్తుంది.టెల్ అవీవ్ పక్కనున్న రామత్-గాన్‌లోని డైమండ్ ఎక్స్ఛేంజ్‌లో ఎస్‌బీఐ బ్రాంచ్ ఉంది. ఆ బ్రాంచ్? స్థానిక కార్పొరేట్‌లకు ట్రేడ్ ఫైనాన్స్ అందిస్తుంది. అలాగే భారత ప్రాజెక్టులకు బ్యాంక్ గ్యారెంటీలు, వ్యాపార ఖాతాలు తదితర సేవలు అందిస్తుంది. మరోవైపు భారత్?-ఇజ్రాయెల్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్?టీఏ)పై చర్చలు వేగవంతం అయ్యాయి. ఇరుదేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంచే లక్ష్యంతో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ డిసెంబర్‌లో ఇజ్రాయెల్‌ను సందర్శించగా, అంతకు ముందు నవంబర్‌లో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్ ఆ దేశంలో పర్యటించారు. గత నెలలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్? నెతన్యాహు, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో మాట్లాడారు. వీరిద్దరూ త్వరలో కలవడానికి కూడా సుముఖత వ్యక్తం చేశారు. 2025లో ఇరుదేశాల మంత్రుల పరస్పర పర్యటనల తర్వాత ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం (బీఐటీ)పై సంతకాలు జరిగాయి. ఈ నేపథ్యంలో భారత్?-ఇజ్రాయెల్ మధ్య ఆర్థిక సంబంధాలను మరో స్థాయికి తీసుకెళ్లడంలో తమ బ్యాంక్? ఒక పటిష్టమైన వారధిగా పనిచేస్తోందని ఎస్?బీఐ ప్రతినిధులు పేర్కొన్నారు.రక్షణ సహకారంభారత్-ఇజ్రాయెల్ మధ్య మంచి రక్షణ సంబంధాలు ఉన్నాయి. ఇప్పటికే కుదిరిన డీల్? ప్రకారం, భారత్‌కు లైట్ మెషిన్ గన్స్‌తోపాటు కార్బైన్లను ఇజ్రాయెల్ సరఫరా చేయనుంది. ప్రపంచంలోనే తొలి కంప్యూటరైజ్డ్ రైఫిల్ సిస్టమ్ ːఅర్బెల్ టెక్నాలజీːని భారత్‌కు అందించేందుకు సంబంధిత ఏజెన్సీలతో చర్చలు జరుపుతోంది.త్వరలోనే భారత సైన్యానికి మొదటి విడతగా ఇజ్రాయెల్‌కు చెందిన 40వేల లైట్ మెషిన్ గన్స్ అందనున్నాయి. ఇప్పటికే వాటి పరీక్షలు పూర్తయ్యాయని, వాటి ఉత్పత్తి కోసం లైసెన్స్ కూడా పొందినట్లు రక్షణ పరికరాల సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ ఈ ప్రకటించింది. వాటితోపాటు దాదాపు లక్ష 70వేల క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ కార్బైన్ల సరఫరాకు సంబంధించిన ఒప్పందం తుది దశలో ఉన్నట్లు ఇజ్రాయెల్ తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు వివిధ ఏజెన్సీలతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది.

# 17 ఏళ్ల అమ్మాయి గర్భవతి అని చూపించా నాపై కేసులు వేశారు



ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు తేజ, మహేష్ బాబుపై తాను చేసిన వ్యాఖ్యలు మీడియాలో వక్రీకరించారని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో మహేష్ బాబు నటించిన శ్రీమంతుడు సినిమా గురించి, అలాగే మహేష్ బాబు రెండు గ్రామాలను నిజంగా దత్తత తీసుకోవడం గురించి ఆసక్తికర కామెట్స్ చేశారు. ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు తేజ మాట్లాడుతూ, మహేష్ బాబు గ్రామాన్ని దత్తత తీసుకోవడంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.., నిజంగా ఫుల్ హార్టెడ్ గా చేసి ఉంటే గనక హ్యాట్స్ ఆఫ్ టు హిమ్ అని తాను చెప్పానని వివరించారు. అయితే, కొందరు మీడియా సంస్థలు "మామూలుగా ఎక్కువ మంది ఇటువంటివన్నీ చేసేది ఇన్కమ్ టాక్స్ కోసం చేస్తూ ఉంటారు'' అన్న తన వ్యాఖ్యను మాత్రమే హైలైట్ చేసి చూపించారని ఆయన ఆరోపించారు. తాను చెప్పదలుచుకున్న అసలు విషయాన్ని పక్కన పెట్టి, వివాదాస్పద అంశాన్ని మాత్రమే ప్రచారం చేయడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే ఈ ఇంటర్వ్యూలో తేజ పలు ఇతర అంశాలపై కూడా తన అభిప్రాయాలను పంచుకున్నారు. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ విడాకుల కేసులో మధ్యవర్తిత్వం వహించారన్న వార్తలను ఆయన ఖండించారు. రామ్ గోపాల్ వర్మ వన్ మ్యాన్ ఆర్మీ, వన్ మ్యాన్ ఇండస్ట్రీ అని, ఆయనకు ఎవరి సహాయం అవసరం లేదని తేజ అన్నారు. తన సినిమాల్లో లెక్చరర్ పాత్రలను నెగిటివ్ గా చూపించడంపై తరచూ ఎదురయ్యే విమర్శల గురించి తేజ స్పందించారు. నువ్వు నేను సినిమా నుంచి లెక్చరర్ల మీద జోకులు ఎక్కువయ్యాయని, సమాజంలో అందరు లెక్చరర్లు మంచివాళ్లే అని గ్యారెంటీ ఇవ్వలేమని అన్నారు. కొందరు తప్పు చేసేవారు ఉంటారని, వారిని తాను సినిమాల్లో చూపిస్తానని తేజ అన్నారు. కూతురితో అసభ్యంగా ప్రవర్తించే తండ్రులు కూడా సమాజంలో ఉంటారని, అలాంటి వాస్తవాలను సినిమాల్లో చూపించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.చిత్రం సినిమాను ఉదాహరణగా చూపుతూ, 16–17 ఏళ్ల అమ్మాయి గర్భవతి కావడంలాంటి వాస్తవాలను తెరపై చూపినప్పుడు కేసులు పెట్టారని, కానీ సమాజంలో ఇలాంటివి అనేకం జరుగుతున్నాయని తేజ అన్నారు. అలాగే సినిమా పరిశ్రమలో విశ్వాసం చాలా తక్కువని, కొందరు మంచి మనుషులకు మాత్రమే అది ఉంటుందని తేజ వ్యాఖ్యానించారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, తాను బయట ఎలా ఉంటానో ఇంట్లో కూడా అలాగే ఉంటానని, పెద్దగా నటించాల్సిన అవసరం లేదని అన్నారు. పుస్తకాలు చదువుకుంటూ ఎక్కువ సమయం గడుపుతానని, తన భార్య పిల్లలు మాట్లాడితే తాను వింటానని తేజ తెలిపారు. తన కుమారుడు హోరా హోరి చిత్రాన్ని అవుట్ డేటెడ్ అని విమర్శించగా, నిజం సినిమా తనకు ఇష్టమని చెప్పినట్లు తేజ చెప్పుకొచ్చారు.

# సంక్రాంతి బరిలో 10మంది స్టార్ హీరోయిన్లు



సంక్రాంతి సీజన్ మొదలయ్యిందంటే మూవీ లవర్స్?కు హుషారు, హడావుడి మొదలవుతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా బాక్సాఫీస్ వద్ద సినిమాల సందడి మామూలుగా ఉండదు. ప్రతి ఏడాది సంక్రాంతి సినిమాలతో హీరోలతోపాటు హీరోయిన్లూ థియేటర్లలో సందడి చేస్తుంటారు. అలా ఈ ఏడాది కూడా సంక్రాంతికి పలువురు హీరోయిన్లు కొత్త సినిమాలతో ప్రేక్షకులకును అలరించేందుకు రానున్నారు. అయితే ఈసారి రేస్ కాస్త భిన్నంగా ఉంది. ఈ నటీమణులందరికీ తమతమ రీర్?లో ఈ సినిమాల ఫలితాలు కీలకం కానున్నాయి. వారెవరో చూద్దాం!

ప్రభాస్‌తో లక్ రానుందాఃది రాజాసాబ్ః? సినిమాలో రెబల్ స్టార్ ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధి కుమార్? స్క్రీన్? షేర్ చేసుకున్నారు. అయితే ఈ ముగ్గురికి ఈ సినిమా ఫలితం కీలకం కానుంది. రిద్ధికి టాలీవుడ్‌లో ఇప్పటిదాకా చెప్పుకునే రేంజ్?లో హిట్ రాలేదు. నిధికి ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఆ స్థాయి విజయం దక్కలేదు. ఇక మాళవిక ఇదే సినిమాతో టాలీవుడ్?లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజాసాబ్?పై వీళ్లు ఆశలు పెట్టుకున్నారు! ఈ సంక్రాంతి రేస్?లో తొలుత ఈ సినిమానే విడుదల కానుంది. జనవరి 09కి రాజాసాబ్ థియేటర్లలోకి రానుంది.సంక్రాంతి బరిలో నయన్ కూడా!

ఃమన శంకర వరప్రసాద్ గారుః సినిమాలో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా నయనతార నటిస్తున్నారు. అయితే ఃజవాన్ః తర్వాత నయన్?కు పెద్ద హిట్లు పడలేదు. అందుకే ఈ సినిమాపై నయన్? కూడా ఆశలు పెట్టుకున్నారు. అలాగే టాలీవుడ్‌లో నయన్ మళ్లీ కమ్?బ్యాక్ ఇవ్వాలంటే ఈ సినిమా విజయం సాధించడం అవసరం! ఇందులో కేథరిన్ కూడా అతిథి పాత్రలో నటించారు. ఆమెకు కూడా సాలిడ్ హిట్ అవసరం. ఈ చిత్రం జనవరి 12న విడుదల కానుంది.ఈ కాంబో హిట్ కొట్టేనా

ఃభర్త మహాశయులకు విజ్ఞప్తిః చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ కాంబోలో వస్తున్న ఈ చిత్రం కూడా పండగ రేస్?లో ఉంది. జనవరి 13న సినిమా రిలీజ్ కానుంది. నటించిన ఇద్దరు నటీమణులు కూడా రీసెంట్? టైమ్?లో హిట్లు దక్కించుకోలేదు. అందుకే వీళ్ల రీర్?కు కూడా ఈ సినిమా చాలా ముఖ్యమైనదనే చెప్పవచ్చు. అటు హీరో రవితేజ కూడా సక్సెస్ ట్రాక్ ఎక్కాల్సి ఉంది.రెస్పాన్స్ ఎలా ఉండనుందో

ఃనారీ నారీ నడుమ మురారిః సినిమాలో లీడ్? రోల్స్?లో శర్వానంద్–సంయుక్త నటించారు. గతంలో సంయుక్త విరూపాక్ష, సార్ చిత్రాలతో ప్రశంసలు అందుకున్నారు. కానీ ఆ తర్వాత భారీ హిట్లు రాలేదు. ఈ క్రమంలో ఈ సినిమాతో మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కాలని సంయుక్త భావిస్తున్నారు. ఇది 14వ తేదీన విడుదల కానుంది.

రాజు గారి పెళ్లి ఎలా ఉండనుందో

గత సంవత్సరం ఃసంక్రాంతికి వస్తున్నాంః సినిమాతో హీరోయిన్ మీనాక్ష చౌదరి భారీ సక్సెస్ అందుకున్నారు. ఇప్పుడు అదే సక్సెస్?ను కంటిన్యూ చేయాలని మీనాక్ష ఆశిస్తున్నారు. ఈ పండగకు ఃఅనగనగ ఒక రాజుఃతో థియేటర్లలో సందడి చేయనున్నారు. ఇందులో నవీన్? పొలిశెట్టితో కలిసి నటించిన ఈ చిత్రం ఈనెల 14న థియేటర్లలోకి రానుంది.

ఈసారైన పూజ మెరిసేనాసీనియర్ హీరోయిన్ పూజా హెగ్డేకు కూడా చాలా రోజుల నుంచి మంచి హిట్ పడలేదనే చెప్పాలి. ఇటీవల కూలీ సినిమాలో తాను ఆడిపాడిన మోనికా పాట మాత్రం సూపర్? హిట్?గా నిలిచింది. కానీ హీరోయిన్?గా నటించిన సినిమాలకు అంతగా? రెస్పాన్స్? రాలేదు. ఇప్పుడు ఆమె ఃజన నాయకుడుః సినిమాతో అదృష్టం పరిక్షించుకోనున్నారు. జనవరి 09న రిలీజ్ కానున్న చిత్రంపై ఆమె బోలెడు ఆశలు పెట్టుకున్నారు.శ్రీలీలకు కూడా!

ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో ఫలితాలతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో దూసుకెళ్లారు శ్రీలీల. నటనతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల విడుదలైన ఃమాస్? జాతరః, ఃజూనియర్ః? సినిమాలు నిరాశ పర్చాయి. దీంతో శ్రీలీలకు కూడా ఓ సాలిడ్ హిట్ అవసరమైంది. దీంతో ఈ పండుగకు విడుదల కానున్న ఃపరాశక్తిఃపై అంచనాలు పెట్టుకున్నారు. ఈ సినిమాతో మళ్లీ సక్సెస్ బాట పట్టాలని శ్రీలీల ఆశిస్తున్నారు. ఈ సినిమా 10న విడుదల కానుంది.

# ఆ సినిమా నుంచి తప్పుకుంటా అని చెప్పా.. అది క్లాసిక్ అవుతుందని అప్పుడే చెప్పా



ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించారు. చివరిగా రంగమార్తాండ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు కృష్ణవంశీ. గతంలో ఓ ఇంటర్వ్యూలో కృష్ణవంశీ మాట్లాడుతూ.. తన రీర్‌లో ఎదురైన అనుభవాలను, ముఖ్యంగా మురారి సినిమా మహేష్ బాబు రీర్‌కు ఎంత కీలకమో వివరించారు. నిర్మాతల పట్ల తనకు గౌరవం ఉందని, నిర్మాతలు తన సినిమా సెట్‌కు రావడం అభ్యంతరం కాదని స్పష్టం చేశారు. నిన్నే పెళ్లాడతా, సింధూరం, చంద్రలేఖ, అంతఃపురం, సముద్రం వంటి చిత్రాలలో నిర్మాతలు సెట్‌లో ఉన్నప్పటికీ, క్రియేటివ్ అంశాలలో తప్పుగా జోక్యం చేసుకోలేదని అన్నారు కృష్ణవంశీ. మురారి సినిమా నిర్మాణ సమయంలో నిర్మాత రామ్ లింగేశ్వర రావు గారితో చిన్నపాటి ఐడియా డిఫరెన్స్ వచ్చిందని, అది పెద్దది కాకుండా ఆయన తన బావమరిది బులి సుబ్బారావును అప్పగించి, దూరగా ఉన్నారని తెలిపారు కృష్ణవంశీ.అయినప్పటికీ బులి సుబ్బారావు, మురారిలాంటి సినిమా తీయించడానికి అడ్డుపడకుండా తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, ఆ విషయంలో అని వెల్లడించారు. మురారి సినిమా విడుదల సమయానికి మహేష్ బాబు రీర్ యువరాజు, వంశీ వంటి డిజాస్టర్ల తర్వాత ప్రశ్నార్థకంగా ఉందని కృష్ణవంశీ అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యక్తమయ్యాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అలనాటి రామచంద్రుడు అనే పెళ్లి పాట విషయంలో పెద్ద వివాదం జరిగిందని కృష్ణవంశీ గుర్తుచేసుకున్నారు. చివరి పాట మాస్ డ్యాన్స్‌తో ఉండాలని అంతా కోరగా, తాను దానికి పూర్తిగా వ్యతిరేకించానని చెప్పారు. ఆ పాట ఈ సినిమాకు అత్యవసరమని, అది క్లాసిక్ గా దశాబ్దాల పాటు నిలిచిపోతుందని తనకు తెలుసు అని చెప్పారట. ఈ విషయం కృష్ణ గారి దృష్టికి వెళ్ళగా, కృష్ణవంశీ రెండు ఆప్షన్లు ఇచ్చారు: ఒకటి, తనను ఈ పాట చేయనివ్వండి, అది కొన్ని దశాబ్దాల పాటు గుర్తుండిపోతుందని, రెండోది, తాను సినిమా నుండి తప్పుకొని, వారికి కావాల్సిన కమర్షియల్ పాటను చిత్రీకరించుకొని సినిమా విడుదల చేసుకోమని, కానీ తన పేరును తీసేయమని. తన దృష్టిలో ఆ కమర్షియల్ పాట సినిమాకు అవసరం లేదని, మహేష్ రీర్ కూడా ముఖ్యమే కాబట్టి వారికి నచ్చినట్లు చేసుకోవచ్చని చెప్పానని ఆయన వివరించారు. మురారి దశాబ్దాల పాటు గుర్తుండిపోతుందని తాను ముందే చెప్పానని, అది నిజమైందని కృష్ణవంశీ అన్నారు.

# ఒకే స్టేజ్ పై వెంకటేశ్, చిరంజీవి.



మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ మన శంకరవరప్రసాద్ గారు. గతేడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ అనిల్ రావిపూడి.. ఇప్పుడు ఈ సినిమాతో మరోసారి సక్సెస్ అయ్యేందుకు రెడీ అయ్యారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. చాలా కాలం తర్వాత చిరు నటిస్తున్న పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. ఈ సినిమాపై ఇప్పటికే మంచి హైప్ నెలకొంది. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార కథనాయికగా నటిస్తుండగా.. అతిథి పాత్రలో కనిపించనున్నారు విక్టరీ వెంకటేశ్. చిరు, వెంకీ ఒకే సినిమాలో కనిపించడడంతో ఈ మూవీ చూసేందుకు అడియన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, ట్రైలర్, టీజర్ ఆకట్టుకున్నాయి. ఈ సినిమాను సంక్రాంతి పండక్కి జనవరి 12న రిలీజ్ చేయనున్నారు.ఇప్పటికే మన శంకరవరప్రసాద్ గారు సినిమా ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. మరోవైపు విభిన్న కంటెంట్ అంశాలతో.. తనదైన స్టైల్లో వరుసగా ప్రమోషన్ వీడియోస్ షేర్ చేస్తున్నారు డైరెక్టర్ అనిల్ రావిపూడి. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్ అధికారికంగా ప్రకటించింది మూవీ టీమ్. ఈ వేడుకను జనవరి 7న హైదరాబాద్ లో నిర్వహించనున్నారు. ఈ వేడుకకు చిరుతోపాటు వెంకీ సైతం రానున్నారట. ఇద్దరు కలిసి ఒకే స్టేజ్ పై ప్రేక్షకులను అలరించనున్నారు.వీరితోపాటు లేడీ సూపర్ స్టార్ నయనతార సైతం రానున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి గతేడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్టు అందుకున్న వెంకీ.. ఈసారి చిరుతో కలిసి ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడానికి వస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి బరిలో 7 సినిమాలు ఉన్న సంగతి తెలిసిందే.




అందాల ముద్దుగుమ్మ కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ ముద్దుగుమ్మ తన గ్లామర్‌తో కుర్రకారు గుండెల్లో మంటలు పెడుతుంది. తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా చీరకట్టులో తన అందంతో ప్రతి ఒక్కరినీకట్టుకుంటుంది. మరి మీరు కూడా ఆ ఫొటోలపై ఓ లుక్ వేయండి.కన్నడ బ్యూటీ కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు బుచ్చి బాబు సనా దర్శకత్వంలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ సరసన ఉప్పెన సినిమాలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ అందుకుని, స్టార్ హీరోయిన్ రేంజ్‌లో మంచి ఫేమ్ సంపాదించుకుంది.కన్నడ బ్యూటీ కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు బుచ్చి బాబు సనా దర్శకత్వంలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ సరసన ఉప్పెన సినిమాలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ అందుకుని, స్టార్ హీరోయిన్ రేంజ్‌లో మంచి ఫేమ్ సంపాదించుకుంది.ఉప్పెన మూవీలో బేబమ్మ గా నటించి, ఆ పాత్రలో తన అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకొని, కుర్రకారు ఫేవరెట్ అయిపోయింది. దీంతో ఈ బ్యూటీ టాలీవుడ్‌లో చాలా తక్కువ సమయంలోనే సీనియర్ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు కానీ, ఈ అమ్మడుకు మాత్రం అదృష్టం కలిసి రాలేదనే చెప్పాలి.ఉప్పెన మూవీలో బేబమ్మ గా నటించి, ఆ పాత్రలో తన అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకొని, కుర్రకారు ఫేవరెట్ అయిపోయింది. దీంతో ఈ బ్యూటీ టాలీవుడ్‌లో చాలా తక్కువ సమయంలోనే సీనియర్ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు కానీ, ఈ అమ్మడుకు మాత్రం అదృష్టం కలిసి రాలేదనే చెప్పాలి.ఈ మూవీ తర్వాత ఈ చిన్నది టాలీవుడ్‌లో చాలా అవకాశాలు అందుకుంది. దాదాపు వరసగా రెండు మూడు సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేసింది. కానీ లక్కు మాత్రం కలిసిరాలేదు. చేసిన సినిమాలు దాదాపు అన్నీ కూడా ఫ్లాప్ అయ్యాయి. దీంతో టాలీవుడ్ ఐరన్ లెగ్‌గా మారిపోయింది ఈ అందాల చిన్నది.ఈ మూవీ తర్వాత ఈ చిన్నది టాలీవుడ్‌లో చాలా అవకాశాలు అందుకుంది. దాదాపు వరసగా రెండు మూడు సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేసింది. కానీ లక్కు మాత్రం కలిసిరాలేదు. చేసిన సినిమాలు దాదాపు అన్నీ కూడా ఫ్లాప్ అయ్యాయి. దీంతో టాలీవుడ్ ఐరన్ లెగ్‌గా మారిపోయింది ఈ అందాల చిన్నది.దీంతో మెల్లిగా తెలుగులో అవకాశాలు తగ్గడం మొదలు అవ్వడంతో ఈ బ్యూటీ కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ పై కన్నేసి, అక్కడికి షిఫ్ట్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు ఇతర భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది.దీంతో మెల్లిగా తెలుగులో అవకాశాలు తగ్గడం మొదలు అవ్వడంతో ఈ బ్యూటీ కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ పై కన్నేసి, అక్కడికి షిఫ్ట్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు ఇతర భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది.క ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టి?వ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా, చీరలో తన అందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టి?వ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా, చీరలో తన అందాలతో అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని అనుకోలేదు.



వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు నిర్మాత నాగవంశీ. చిన్న, పెద్ద అని తేడా లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ రాణిస్తున్నారు. తాజాగా నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నాగవంశీ మాట్లాడుతూ.. 2025 తనకు మిశ్రమ అనుభవాలను మిగిల్చిందని, అయితే చాంబర్ ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్‌గా ఘన విజయం సాధించడం ఒక్కటి హ్యాపీ మూమెంట్ అని ఆయన పేర్కొన్నారు. 2024లో రివ్యూల గురించి మాట్లాడకూడదని తాను ఒక తీర్మానం చేసుకున్నానని నాగవంశీ తెలిపారు. జనాలు రెగ్యులర్ సినిమాలు చూడటం ఎలా తెలిపారు. తన రాబోయే సినిమా రిలీజ్‌ల గురించి మాట్లాడుతూ, 2026 చాలా బిజీగా ఉంటుందని, హిట్‌ల సంఖ్య ముఖ్యం కానీ రిలీజ్‌ల సంఖ్య కాదని నాగవంశీ తెలిపారు.'అనగనగా ఒక రాజు' సంక్రాంతికి, 'ఫంకీ' క్రిస్మస్‌కు అనుకున్నప్పటికీ, అనూహ్య పరిస్థితుల వల్ల అన్నీ ఒకే బంచ్‌గా మారాయని చెప్పారు. గత ఏడాది ఒకటి రెండు ఫ్లాపులు రాగానే, సోషల్ మీడియాలో తన పని అయిపోయిందని విమర్శలు వచ్చాయని, కానీ వాటికి భిన్నంగా తాను ఎక్కువ సినిమాలు చేయడం ప్రారంభించానని అన్నారు. ఆగస్టులో వచ్చిన ఫ్లాపులు తాను నిర్మించినవి కాదని, కేవలం డిస్ట్రిబ్యూట్ చేసిన చిత్రాలని, దానివల్ల తనను నిందించడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. 2025లో తనను ఆశ్చర్యపరిచిన సినిమా గురించి అడగ్గా, తాను తీసిన 'కింగ్డమ్ణ అనుకున్న స్థాయిలో ఆడకపోవడం ఒక ఆశ్చర్యకరమైన విషయమని, సెకండ్ హాఫ్‌లో ఎక్కడో ట్రాక్ తప్పిందని ఆయన అన్నారు.ఒక హీరో లేదా దర్శకుడితో సినిమా చేసిన తర్వాత ఫలితం సరిగా రాకపోతే, వారితో సంబంధాలు దెబ్బతింటాయనే అభిప్రాయాన్ని నాగవంశీ ఖండించారు. సినిమా జర్నీ స్మూత్‌గా ఉంటేనే సంబంధాలు నిలబడతాయని, హిట్ లేదా ఫ్లాప్ అనే అంశం ముఖ్యం కాదని స్పష్టం చేశారు. జర్నీ బాగా లేకపోతే హిట్ అయినా కూడా సినిమా చేయాలనిపించదని ఆయన అన్నారు. సినిమా ఇండస్ట్రీలో వార్తలు, గాసిప్‌లు, కలెక్షన్ల లెక్కలు, పోస్టర్ల ప్రచారం అంతా ఒక మిథ్ అని నాగవంశీ అన్నారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com